

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 71 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 2, ఫిబ్రవరి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


- పనిచేయని మంత్రులపై వేటు తప్పదా
- మంత్రులపై ప్రజా వ్యతిరేకత ప్రభుత్వంపై పడుతుంది
- మంత్రుల పనితీరుపై రహస్యంగా ఆరాధిస్తున్న సీఎం
- ప్రజా పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి
- ప్రజల అసమ్మతికి కారణాలను పరిశీలిస్తున్నారు
- ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకుంటున్న మంత్రులపై చర్యలు తప్పవా!?
- ప్రజాసేవను సులువుగా తీసుకుంటే ప్రమాదం జరుగుతుంది : డాక్టర్ బరిగెల శివ



# పాలనపై.. పదును పెంచిన సీఎం!

## మంత్రివర్గ విస్తరణలో మంత్రుల మార్పు తప్పదా !

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణలో మంత్రుల సేవల పట్ల ప్రజల విశ్వాసం ఏ విధంగా ఉందో పసిగట్టడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశారని డాక్టర్ బరిగెల శివ అన్నారు. శాసనసభ్యులు కష్టపడి పనిచేస్తున్న నియోజకవర్గాలలో మంత్రుల ఆధిపత్యం పెరిగిపోయి గ్రూపు రాజకీయాలను పెంచి పోషిస్తూ భూకబ్జాలకు పాల్పడుతున్నారని దానివల్ల ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిపోతుందని ఎమ్మెల్యేలు పలు సందర్భాల్లో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లుగా గతంలో అనేక సందర్భాలను పరిశీలించవచ్చునని అన్నారు. మంత్రుల పేరు చెప్పుకొని ద్వితీయ శ్రేణి నాయకులు రాజకీయ పలుకుబడి కోసం పెత్తనాలు చేయడం ఆనవాయితీగా మారిపోవడంతో గ్రామస్థాయి, మండలస్థాయి, జిల్లాస్థాయి నిజాయితీగా జెండా మోసిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అనేక రకాలుగా ఇబ్బందులను ఎదుర్కోవడాన్ని సీఎం సీరియస్ గా తీసుకున్నట్లు విశ్వసనీయ

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



## దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్


- గురజాడ మాటలతో బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతారామన్
- రూ. 50,65,345 కోట్లతో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పన
- వేతన జీవులకు ఊరట కలిగిస్తూ.. 12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ
- చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- రైతుల కోసం మరో కొత్త పథకం
- కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ
- సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు
- 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత
- వరుసగా ఎనిమిదవసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

వివరాలు 6లో

## వేతన జీవులకు భారీ ఊరట

- 12 లక్షల వరకు పన్ను మినహాయింపు
- కొత్త ఆదాయచట్టంపై వచ్చే వారం బిల్లు
- బడ్జెట్‌లో ప్రకటించిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

6



## స్పీకర్ నియోజకవర్గంలో దళిత అధికారికి అవమానం

- దళిత అధికారులపై దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయి
- దళిత అధికారులకు అండగా ఉద్యోగ సంఘాల డిమాండ్

వివరాలు 2లో

## బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

### రాష్ట్రపతి ముర్మును కలిసి బడ్జెట్ ప్రతి అందచేత

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(జై భీమ్ న్యూస్) :**



వార్షిక బడ్జెట్ 2025-26కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టకు ముందు బడ్జెట్‌ను కేబినేట్ ఆమోదించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రధాని మోడీ అధ్యక్షతన భేటీ అయిన కేబినేట్ బడ్జ్‌కు ఆమోదం తెలిపింది. అంతకు ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్మతో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ భేటీ అయ్యారు. బడ్జెట్ కాపీని రాష్ట్రపతికి ఆర్థిక మంత్రి అందించారు. అధికారులతో కలసి ఆమె స్వయంగా రాష్ట్రపతి భవన్ వెళ్లి బడ్జెట్ కాపీని అందించారు. దీంతో ఆనవాయితీగా రాష్ట్రపతి ముర్మ నిర్మలమ్మకు స్వీట్ తినిపించారు. శనివారం ఉదయం 11 గంటలకు లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు.

## మనోడు గట్టోడే

### మనసున్న మహారాజు ఎన్ బలరాం

- సింగరేణి సేవలో రారాజు
- కష్టజీవులైన కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాడు.
- సెంట్రల్ డిప్యూటేషన్
- సహజంగా మూడేళ్లు లేదా ఐదేండ్లకు మించి రావడం అరుదైన అవకాశం

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**



ఎన్. బలరాం ఐఆర్ఎస్ (2010) ఆరో ఏడాదికి డిప్యూటేషన్ పదవీకాలం కొనసాగిస్తూ డీఓపీటీ ఉత్తర్వులు జారీ చేశారు. సింగరేణి సంస్థలో డైరెక్టర్ (ఫైనాన్స్)గా ఉంటూ సింగరేణి సీఎండీగా కొనసాగుతున్న పాలమూరు గిరిజన బిడ్డ ఎన్.బలరాం ఐఆర్ఎస్ కష్టపడి పైకి రావాలనుకునే వాళ్లకు ఆదర్శవంతంగా నిలుస్తున్నారు. మనోడు పేదోడు,కష్టపడి చదువుకుండు, సిటీ ఛే-నెంబరు దగ్గర కూలిపని చేసి పైచదువులు చదివిన ఎన్.బలరాం ఐఆర్ఎస్ తాను పడ్డ కష్టాలు మరొకరు పడొద్దని,తెలంగాణ పిల్లలు సివిల్స్ మెయిన్స్ లో రాణించాలని సర్కారును ఒప్పించి సింగరేణి సంస్థ ద్వారా చేతనైన సాయం చేయడం గమనార్హం. తెలంగాణ బిడ్డలు సివిల్స్‌లో రాణించి ఎక్కువ మంది అల్ ఇండియా సర్వీసుకు ఎంపికైతే తెలంగాణకే గర్వకారణం.

## విశాఖలో దారుణం

### ఆన్లైన్ గేమ్స్ ఆడొద్దని చెప్పినందుకు కన్నతల్లిని దారుణంగా హత్య చేసిన కొడుకు

వివరాలు 4లో

# సంపాదకీయం

## మూక్ నాయక్ (Mute Hero)

### పత్రికకు జనవరి31తో 105 ఏళ్ళు




దళిత జాతులకు సాంఘిక, రాజకీయ అవగాహన కల్పించడం కోసం అంబేద్కర్ నడిపిన పత్రిక మూక్ నాయక్. ఈ పత్రిక 1920 జనవరి 31న పక్షపత్రిక గా ప్రారంభమైంది. దీని ప్రచురణకు ముందు, ఈ పత్రిక విషయం ప్రజలకు తెలియజేయడానికి, అప్పట్లో ఏ పత్రిక కూడా ఒప్పుకో లేదంటే, పరిస్థితులను అర్థం చేసుకోవచ్చు. అంటే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపిస్తున్న మూక్ నాయక పత్రిక ప్రకటనను వేయడానికి, అప్పట్లో ఎవరు ముందుకు రాలేదు. స్వరాజ్యం నా జన్మ హక్కు' అంటూ జబ్బలు చర్చుకున్న బాలగంగాధర తిలక్ నడుపుతున్న' కేసరి' పత్రిక కూడా అంబేద్కర్ మూక్ నాయక్ ప్రకటనను వేయడానికి నిరాకరించింది. దీనిని బట్టి స్వాతంత్ర ఉద్యమ కాలంలో నడిచిన పత్రికలు దళిత వర్గాల అభివృద్ధి పట్ల ఎంత దారుణంగా వ్యవహరించాయో తెలుసుకోవచ్చు. కింది జాతులకు పత్రికలు ఉండడం వారు రాజకీయ సాంఘిక విషయాలను అర్థం చేసుకోవడం అప్పుడే కాదు, ఇప్పుడు కూడా ఈ సమాజానికి ఇష్టం లేదు. డాక్టర్ అంబేద్కర్ స్థాపించిన' మూక్ నాయక్' ఎన్నో విషమ పరిస్థితులను ఎదుర్కొన్నది. ఈ పత్రిక అంబేద్కర్ అభిప్రాయాలను ఎప్పటికప్పుడు ప్రకటించేది. కింది కులాల పట్ల వివక్ష చూపే హిందూ సమాజాన్ని విమర్శించడం, దళితులకు ప్రోత్సాహాన్ని ఇవ్వడం, వారు నిర్వహించాల్సిన కర్తవ్యాన్ని ఉపదేశించటం అన్నీ ఈ పత్రిక ద్వారానే జరిగేవి. హిందూ సమాజంలో వర్ణాలు నాలుగు కాదు. మూడే. బ్రాహ్మణులు, బ్రాహ్మణ ఇతరులు, అస్పృశ్యులు' అన్నారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. భారతదేశానికి రాజకీయ స్వాతంత్రం వస్తే, అది ఈ అందరికీ రావాలి. ఆర్థిక ,సామాజిక రంగాలలో సమానత్వం అందరికీ ఉండాలి' అని మూక్ నాయక పత్రిక ద్వారా ప్రకటించాడు డాక్టర్ అంబేద్కర్. బ్రిటిష్ వాళ్ళని ఎదుర్కోవడం భారతీయులకు ఎంత న్యాయ సమ్మతంగా కనిపిస్తుందో, బ్రాహ్మణులను ఎదుర్కోవడం దళిత జాతులకు అంత సమంజసం గానూ, న్యాయ సమ్మతం గానూ చూస్తున్నదని అంబేద్కర్ చెప్పాడు. కనీస ప్రాథమిక హక్కులే లేని దళిత జాతులకు స్వరాజ్యం అనవసరం. బ్రిటిష్ పాలకవర్గం పోతే హిందువుల చేతుల్లో వారు మరోరకమైన బానిసత్వాన్ని అనుభవిస్తారన్న సత్యం ఆయన చాటి చెప్పారు. ఈ పత్రిక నడిపే నాటికి అంబేద్కర్ వర్ణవ్యవస్థను గురించిన పోరాటానికి పూర్తి సన్నద్ధంగా లేడు. దానికి రెండు కారణాలు ఉన్నాయి. మొదటిది ఆయన ప్రభుత్వ కళాశాలలో ప్రొఫెసర్ గా ఉండడం. రెండోది, ఆయన లండన్ చదువు పూర్తి కాకపోవడం. చదువు పూర్తయితే తప్ప ఆయన రంగంలోకి దిగదల్చుకోలేదు. ఈ నేపథ్యంలో అంబేద్కర్ మూక్ నాయక్ పత్రిక నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు. అప్పటి తన అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడి చేయడానికి ఈ పత్రికను ఉపయోగపెట్టాడు. ఈ పత్రిక ఎక్కువకాలం నడవలేదు. తర్వాత కాలంలో డాక్టర్ అంబేద్కర్ – 1927 ఏప్రిల్ 3న బహిష్కృత భారత్ పక్ష పత్రికను – సమత పత్రికను – 1927లో అంబేద్కర్ అనుయాయులైన దేవరాజు నాయక్, కాంద్రేకర్ లు జనతా పత్రికను ప్రారంభించారు. ఇలా అంబేద్కర్ తాత్విక సిద్ధాంతాన్ని ప్రచారం చేయడానికి అప్పట్లో ఈ పత్రికలు ఎంతగానో ఉపకరించాయి. ఇంకొక దురదృష్టం ఏంటంటే, అంబేద్కర్ పట్ల, కింది వర్గాల అభివృద్ధి పట్ల అప్పటినుంచి ఇప్పటివరకు, మీడియా ధోరణి ఏమీ మారలేదు. పత్రికలు పెట్టుబడిదారీ విష పుత్రికలని శ్రీ శ్రీ అన్నట్టుగానే, పెట్టుబడిదారులు, వాళ్ళ అనుబంధం రాజకీయ పార్టీల కరపత్రాలుగా ఇప్పటి మీడియా నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నది. నిన్న మొన్నటి వరకు ప్రధాన జర్నలిస్టు సంఘాలు సైతం, ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి నాడు ఆయన విగ్రహాలకు పూలమాలలు వేయడానికి కూడా ముందుకు రాలేదు. రాజ్యాంగంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ అయిన మీడియాకు దారి చూపిన కథ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని మీడియా దారిలో కనపడకుండా చేయటం లక్ష్యంగా మెయిన్ స్ట్రీమ్ మీడియా తన వంతు ప్రయత్నాన్ని ఎప్పటికప్పుడు కొత్త కొత్తగా చేస్తూనే ఉంది. పోనీ, దళిత జాతుల్లో ఎదిగిన వారైనా అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా ఒక బలమైన ప్రత్యామ్నాయ మీడియాని స్థాపించడానికి ముందుకు వస్తారా అంటే, అదీ లేదు. అన్నట్టు మీడియాలో పనిచేస్తున్న దళిత వర్గాలకు సైతం తమ చేతుల్లో అక్షరాన్ని, పెన్ను, పుస్తకం ని పెట్టిన మహనీయుడు స్థాపించిన పత్రిక గురించిన కనీస సమాచారం కూడా మెజారిటీ దళిత జర్నలిస్టులకు తెలియకపోవడం శోచనీయం.

## దోషులను శిక్షించాలి

**ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్యే నాగరాజు**

**భువనగిరి, ఫిబ్రవరి 1 (జై భీమ్ ప్రతినిధి) :**



ఇటీవలన సూర్యాపేటలో పరువు హత్య జరిగిన మాల కులమున చెందిన బంటి కుటుంబాన్ని శనివారం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు సూర్యాపేటలోని బాధిత కుటుంబాన్ని కలసి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు అలాగే ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు ఇలాంటి సంఘటనలు పునరవృతం కాకుండా చూడాలని పోలీస్ అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో మాల మహా నాయకులు హసేన్ రవి తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలనపై "పదును"పెంచిన సీఎం

మొదటి పేజీ తరువాయి



సమాచారం అన్నారు. పలుమార్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా వేదికల ఆధారంగా మంత్రులు కష్టపడి పనిచేస్తూ ప్రజల్లో ప్రజా పాలన విశ్వాసాన్ని బలపరచాలని పలు సందర్భాల్లో తెలిపినప్పటికీ మంత్రులు సునాయసంగా తీసుకోవడంతో ద్వితీయ శ్రేణి నాయకుల పెత్తనాన్ని తట్టుకోలేని ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు నేరుగా సీఎంకు మొరపెట్టినట్లు తెలుస్తోందన్నారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో మంత్రివర్గ విస్తరణ జరుగుతూ ఉండగా వరంగల్లో జరుగుతున్న బీసీ గర్జన కులగణన ఆధారంగా బీసీలంతా ఐక్యంగా ఏర్పడి మంత్రి పదవి కోసం కులగణన లెక్కలను పరిగణలోనికి తీసుకోవాలని కొట్లాటలు రేపుతున్నట్టు గమనించగలమన్నారు. బలాన్ని నిరూపించుకునే క్రమంలో ఎస్సీ వర్గీకరణ అమలుపరచడానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో లక్షల మంది జనాన్ని పోగుచేస్తూ ఏడవ తారీకు లక్ష డబ్బులు 1000 గొంతుకల భారీ బహిరంగ సభకు ఎమ్మార్పీఎస్ కార్యాచరణ చేస్తుండడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం దెబ్బతినొద్దనే క్రమంలో నేరుగా రంగంలోకి దిగిన తెలంగాణ బాస్ రేవంత్ రెడ్డి ప్రజలకు ఏ విధమైన అసౌకర్యాలు కల్పించబడుతున్నాయో వాటన్నిటిని నేరుగా ఎదుర్కొని పరిష్కారాన్ని చూపించే విధంగా స్వప్రయత్నం చేయడంలో భాగమే ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఫామ్ హౌస్ లో పదిమంది ఎమ్మెల్యేలతో రహస్య సమావేశం నిర్వహించి మంత్రులు చేస్తున్న సేవలపై ఆరాధిస్తున్నారన్నారు. ప్రజా పాలనలో సంవత్సర కాలం పాటు పథకాల అమలులో బిజీ బిజీగా గడిపిన సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనపై దూకుడు పెంచుతూ ప్రజలకు నేరుగా సేవలందించే కార్యక్రమాన్ని తన భుజస్కందాలపై వేసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి సామాన్య కార్యకర్తలే బలంగా నిలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర వహించాలని గమనిస్తున్న సీఎం పేద ప్రజలకు అండగా నిలవడంలో మంత్రుల పాత్ర ఎంత మేరకు ఉందో కనుక్కనే పనిలో కమాండ్ కంట్రోల్ మీటింగ్ లో మంత్రులంతా పాల్గొనగా ఎమ్మెల్యేలు తెలియపరచిన వివరాలను, ఆయా నియోజకవర్గాల,సమస్యలను మంత్రులతో ఘాటుగా చర్చించినట్లు సమాచారమన్నారు. ఇద్దరు ముగ్గురు మంత్రుల(దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి,పొన్నం ప్రభాకర్) మినహాయిస్తూ మిగతా మంత్రులలో ముగ్గురివరకు మార్పు తప్పదనే కోణంలో తెలంగాణ ప్రజలు పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా మంత్రులపై ప్రజలు తిరుగుబాటుతనాన్ని ప్రదర్శించడాన్ని సీఎం ససేమీరా సహించడం లేదన్నారు. సంవత్సర కాలంలో పేద ప్రజలకు అద్భుతమైన సేవలు అందించి ప్రజల దగ్గర నుండి ఫలితాలు రాబట్టిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేకతకు మంత్రులకు ప్రజలకు మధ్య ఎడబాటు ఎందుకు కలుగుతుందో క్షేత్రస్థాయిలో పరీక్షిస్తున్నట్లు తెలంగాణ ప్రజలు భావిస్తున్నారన్నారు. మంత్రుల వద్ద పెత్తనం చేస్తున్న రెండో స్థాయి నాయకుల వల్ల ప్రజలు తీవ్ర మనోవేదనకు,తీవ్ర ఇబ్బందులకు తీవ్ర సమస్యలకు గురైతున్నారని సీఎం పసిగట్టారన్నారు. ప్రజలకు ప్రభుత్వం మేలు చేస్తుంటే మంత్రుల వద్ద ఉన్న నాయకులు కీడు చేయడాన్ని జీర్ణించుకోలేకపోవడం గమనించగలమన్నారు. అన్ని తనై భరిస్తున్నప్పటికీ ప్రజల మధ్యలో సేవ చేయడానికి మంత్రులకు అంత అలసత్వం ఎందుకు అంటూ మంత్రుల సేవలపై సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వమంటే సీఎం ఒకరేననే కోణంలో పరిపాలన సాగుతూ ఉండడాన్ని ఒకరిద్దరు మంత్రులు మినహా ఎవరు సరైన రీతిలో పనిచేయకపోవడం ప్రజా వ్యతిరేకతకు కురుకొలుకుతున్న ప్రతిపక్షాలకు దీటైన సమాధానం ఇచ్చే విధంగా పనిచేయడంలో మంత్రుల శక్తి సామర్థ్యాలు తగ్గిపోతుండడం పట్ల సీఎం అసంతృప్తిగా ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం అన్నారు. ఏ లక్ష్యంతో నైతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు బలపరిచారో వాళ్ళ నమ్మకాలను వమ్ము చేయకుండా శాసనసభ్యులు మంత్రులు ఐకమత్యంతో పని చేయాలన్నది లక్ష్యంగా పెట్టుకొని ప్రజాపాలనకు ప్రజల మద్దతు కూడా పెట్టే విధంగా సేవలు చేయాల్సినది పోయి అధికారాన్ని పదవులను ఆస్వాదిస్తూ కాలయాపనగా పనిచేస్తుండడం సీఎం తట్టుకోలేకపోతున్నారన్నారు. మంత్రులు నిజాయితీగా నిష్పక్షపాతంగా సమయపాలనకు మించి పనిచేస్తున్నట్లయితే శాసనసభ్యుల సమావేశం అంత రహస్యంగా ఉన్నపాటుగా ఎందుకు నిర్వహించవలసి వచ్చిందంటూ ప్రజలు ఆలోచనలో పడ్డారన్నారు. సేవ చేస్తూ ప్రజల మెప్పును పొందుకొంటున్న నాయకులకు ప్రభుత్వం ఎల్లవేళలా మద్దతు తెలుపుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర పరిపాలన, హోంశాఖ, విద్యాశాఖలను ఒక్కడై పరిపాలిస్తూ సమర్థవంతమైన పాలనను తెలంగాణ సమాజానికి అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ప్రజాపాలనపై నమ్మకం కల్పిస్తుంటే ఒకే శాఖలో మంత్రులుగా కొనసాగుతున్న మంత్రిత్వ శాఖల నాయకులు అలసత్వాన్ని ప్రదర్శించడం ప్రభుత్వ పాలనకు నష్టమన్నారు. సీఎంతో ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యుల వివరాలు పరిశీలించగలమన్నారు.

**సీఎం సమావేశపు వివరాలు..**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10 మంది ఎమ్మెల్యేల భేటీతో కాంగ్రెస్ పార్టీలో మొదలైన అలజడి కమాండ్ కంట్రోల్ సెంటర్లో మంత్రులతో భేటీ కానున్న సీఎం రేవంత్ రెడ్డి. మంత్రి పొంగులేటిపై ఎమ్మెల్యేల అసంతృప్తి. పాలేరు పర్యటనను రద్దు చేసుకొని మరీ హాజరు కానున్న మంత్రి పొంగులేటి అధికారులు ఎవరూ సమావేశానికి రావద్దని రేవంత్ రెడ్డి ఆదేశం. స్థానిక సంస్థలు,ఎమ్మెల్సీ ఎన్నికల ముందు ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేస్తే ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళతాయని అధిష్టానం ఆందోళన చెందుతూ. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఫాంహౌజ్‌లో భేటీ అయిన 10 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.

1. నాయిని రాజేందర్ రెడ్డి
2. భూపతి రెడ్డి
3. యెన్నం శ్రీనివాస్ రెడ్డి
4. మురళీ నాయక్
5. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి
6. సంజీవ్ రెడ్డి
7. అనిరుధ్ రెడ్డి
8. లక్ష్మీకాంత్
9. దొంతి మాధవ రెడ్డి
10. బీర్ల ఐలయ్య

రహస్య సమావేశం నిర్వహించిన సీఎం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు ప్రభుత్వంపై బలమైన నమ్మకాన్ని,విశ్వాసాన్ని బలపరిచే విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే అభివృద్ధి చేసి నిరూపించి చూపించిన పరిపాలన అంశాలను ఆరు గ్యారంటీల అమలు వివరాలను రైతులను ఆదుకుంటున్న రీతిని ప్రజలకు గ్రామస్థాయి నుండి గడపగడపన తెలియజేయాలని సీఎం రేవంత్ రెడ్డి విలువైన పలు సూచనలను సూచించినట్లు పేర్కొన్నారు.

# స్పీకర్ నియోజకవర్గంలో దళిత అధికారికి అవమానం




**దళిత అధికారులపై దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయి.**

**దళిత అధికారులకు అండగా ఉద్యోగ సంఘాల డిమాండ్**

**వికారాబాద్ (జై భీమ్ న్యూస్)**

వికారాబాద్ జిల్లా,ఎస్సీ రిజర్వేషన్ అసెంబ్లీ నియోజకవర్గం అయినా వికారాబాద్ లో ఓ దళిత అధికారికి అవమానం జరిగింది. ఈ నియోజకవర్గం నుండి శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయాన్ని శనివారం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. అయితే ఇక్కడ ఏర్పాటుచేసిన శిలాఫలకంపై విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ సంజీవ పేరును ముద్రించలేదు. దీంతో అతను దళిత వర్గానికి చెందిన అధికారి కాబట్టి, ఉన్నతాధికారులు కావాలనే ఆయన పేరును తొలగించినట్లు తెలుస్తోంది. ఇదే విషయమై సదరు అధికారి కూడా మీడియా ముఖంగా తన ఆవేదనను వ్యక్తం చేశారు. శిలాఫలకాల ముద్రణకు ముందు జాబితాలో కంప్యూటర్ డిజైనింగ్ లోనూ ఆయన పేరు ఉన్నప్పటికీ,శిలాఫలకం పై మాత్రం ఎందుకు వేయలేదని పలువురు దళిత సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇది ఉద్దేశ పూర్వకంగానే జరిగిందని విమర్శిస్తున్నారు. దీంతోపాటు ఆ శాఖలో దళితులపై గత కొన్ని రోజులుగా ఉన్నతాధికారులు వివక్షకు పాల్పడుతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో ఉన్నటువంటి అంబేద్కర్ చిత్రపటాన్ని ఉన్నతాధికారులు ఒత్తిడి తీసుకువచ్చి వారం రోజుల క్రితమే తీసివేయించారని విశ్వసనీయ సమాచారం. ఈ పూర్వ రంగంలోనే డివిజనల్ ఇంజనీరు సంజీవ పేరును తొలగించారని చర్చినీయాంశం అయింది. దీనిపై వికారాబాద్ జిల్లాలోని వివిధ సంఘాల నాయకులతో పాటు, విద్యుత్ శాఖలోని దళిత ఉద్యోగులు,ఇతర శాఖలోని దళిత ఉద్యోగ సంఘాల నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు. సూపరింటెండింగ్ ఇంజనీరు వెంటనే డివిజనల్ ఇంజనీర్ సంజీవకు బహిరంగ క్షమాపణ చెప్పాలని,అంబేద్కర్ చిత్రపటాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యుత్ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. శనివారం డివిజనల్ ఇంజనీర్ కు జరిగిన అవమానంపై శాసనసభాపతి ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు విద్యుత్ శాఖలోని దళిత ఉద్యోగ సంఘాల నాయకులు స్పష్టం చేస్తున్నారు. దీంతోపాటు ఆ శిలాఫలకాన్ని తొలగించి డీఈ పేరును జత చేసి తిరిగి ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ ను డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.



తెలంగాణ రాష్ట్ర దక్షణ మండల విద్యుత్తు పంపిణీ సంస్థ
వికారాబాద్ సర్కిల్ ఆఫీస్
నూతన భవన ప్రారంభోత్సవం
గ్రా॥ వికారాబాద్ మం॥ వికారాబాద్ జిల్లా॥ వికారాబాద్
అంచనా విలువ రూ॥ 3.52 కోట్లు తేది : 01-02-2025
ప్రారంభకులు :
గౌ॥ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు
రాష్ట్ర శాసనసభ సభాపతి మరియు శాసన సభ్యులు, వికారాబాద్
ముఖ్య అతిథులు :
గౌ॥ శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక మరియు విద్యుత్ శాఖమంత్రి వర్యులు
గౌ॥ శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు,
రాష్ట్ర సమాచార సాంకేతిక, పట్టణాభివృద్ధి,పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు మరియు జిల్లా ఇంచార్జీ మంత్రివర్యులు, రంగారెడ్డి
గౌ॥ డా॥ శ్రీ పట్నం మహేందర్ రెడ్డి గారు,
ప్రభుత్వ చీఫ్ విప్, శాసన మండలి
గౌరవ అతిథులు
గౌ॥ శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు, పార్లమెంట్ సభ్యులు,చేవెళ్ల
గౌ॥ శ్రీ సుంకరిరాజు గారు, శాసన మండలి సభ్యులు
గౌ॥ శ్రీ ఎ.వి.యన్. రెడ్డి గారు ,శాసన మండలి సభ్యులు
గౌ॥ శ్రీమతి సురభివాణిదేవి గారు, శాసన మండలి సభ్యులు
గౌ॥ శ్రీ శేరి రాజేష్ రెడ్డి గారు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వికారాబాద్
గౌ॥ శ్రీ యం. ముత్యం రెడ్డి గారు, పి.ఎ.సి.యస్ చైర్మన్, శివరెడ్డి పేట్
ప్రత్యేక ఆహ్వానితులు :
గౌ॥ శ్రీ ప్రతీక్ జైన్ గారు, ఐ.ఎ.యస్., కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, వికారాబాద్
గౌ॥ శ్రీ ముషారఫ్ ఫరూఖీ గారు, ఐ.ఎ.యస్., చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్,టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్.
గౌ॥ శ్రీ యస్. నరసింహులు గారు, ఇంచార్జి డైరెక్టర్/ఆపరేషన్స్/టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్.
గౌ॥ శ్రీ ఎల్. పాండ్యు గారు, సిఇ/ఆర్ ఆర్ జోన్/టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్.
గౌ॥ శ్రీమతి నూకల లీలావతి గారు, యస్ ఇ/ ఆపరేషన్/వికారాబాద్/టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్.
శ్రీ యన్.వెంకట చంద్రశేకర్ రెడ్డి EE/CIVIL
శ్రీ టి.సంజీవ DE/OP/ వికారాబాద్
శ్రీ జి.సూర్య DE/T&C/వికారాబాద్
శ్రీ వి.శ్రీనివాస్ AEE/CIVIL;
శ్రీ వి.సత్యనారాయణ రెడ్డి ADE/OP/పరిగి
శ్రీ డి.పూర్ణ చంధర్ రావు AE/OP/ వికారాబాద్ టౌన్

# సరైన సిద్ధాంత గ్రంధ ప్రణాళికతోనే పరిశోధన



కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం

**కేయూ క్యాంపస్, (జై భీమ్ న్యూస్)**

"సరైన సిద్ధాంత గ్రంధ ప్రణాళికతోనే పరిశోధన ముందుకు వెళ్ళుతుంది" అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అన్నారు, విశ్వవిద్యాలయ పిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల డాక్టర్ ఎ.టి. బి. టి. ప్రసాద్ అధ్యక్షతన, కళాశాల లో జనవరి 27 నుంచి ఫిబ్రవరి 1 ల మధ్య నిర్వహిస్తున్న పీహెచ్డీ పరిశోధకుల కోర్స్ వర్క్ కార్యశాల ముగింపు సమావేశం లో ముఖ్య అతిదిగా విచేసి పరిశోధకుల ను ఉద్దేశించి ప్రసంగించారు, పరిశోధన లో ప్రవేశం పొందినప్పటి నుంచి, సిద్ధాంత గ్రంధ సమర్పణ మధ్య కాలాన్ని సరిగా విభజించు కోవాలని, ముఖ్యంగా డేటా సేకరణ, గ్రంధాలయాల నుంచి డిజిటల్ వేదికలనుంచి డేటా సేకరణ, ప్రాధమిక డేటా సేకరణ వంటి వాటిని దృష్టిలో ఉంచుకొని సమయం ఏర్పాటు చేసుకోవాలి అన్నారు, సేకరించిన డేటా ను అనాలసిస్ చేయటం, వచ్చిన పలితాలను పరిశీలించటం, అప్లై చేయటం, వాటికీ ఎంత సమయం ఇవ్వాలి అనేది చూడాలి, కర్యశాలలు, సెమినార్ లు హాజరు కావాలి, నేర్చుకున్న విషయాలు అవపసన చేసుకోవాలి అప్పుడే పరిశోధకుడు తాను అనుకున్న సమయానికి సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించగలరు అన్నారు, ఈ కార్యక్రమం లో డీన్ ఆచార్య ఎన్. రామనాధ కిషన్, పాఠ్య ప్రణాళిక అద్యక్షులు, ఎన్.ఐ.టి వ్యాయమ విభాగ ఆచార్యులు ఆచార్య రవి కుమార్, ఆచార్య రమేష్ రెడ్డి, స్టాటిస్టిక్స్ విభాగ అధిపతి డాక్టర్ జే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య రామ్ చంద్రం ను శాలువా, జ్ఞాపిక, బొకే తో సన్మానించారు.

## కుంభమేళాపై డా.బి.ఆర్. అంబేడ్కర్ ఏమన్నారంటే ?

**జై భీమ్ డెస్క్(హైదరాబాద్)**



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

1954వ సంవత్సరం నాడు కుంభమేళాలో తొక్కిసలాట జరిగింది.దాదాపు1000 మంది చనిపోయారు.దీనిపై డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ ఇలా స్పందించారు"నగ్నంగా ఉన్న సాధువుల కాళ్ళ క్రింద పడి వందల మంది ప్రజలు చనిపోయారు.ప్రపంచంలోనే ఏ దేశంలో కూడా మతం పట్ల ఇంత అంధ భక్తి,వెర్రితనం ఉండదు.నేనొక మంత్రినై ఉండి నా చేతిలో అధికారం ఉండి ఉంటే ఆర్మీని పంపి ఆ సాధువులను తరిమి వేసే వాడిని.అవసరం పడితే కాల్పులు కూడా జరిపించేవాడిని.లిఎక్కడో కొండల్లో బ్రతికే సాధువులు జనం మధ్యలోకి రావాలంటే సరైన బట్టలు వేసుకొని రావాలి.కానీ మన పాలకులు అప్పుడు ఎలా చేస్తారు.పేరు,అధికారం కోసం జనాల మూఢనమ్మకాలను వాడుకున్నారు.లిమతం కోసం ప్రజలు చనిపోతున్నారు. ఎందుకు వారు గంగలో స్నానం చేస్తే తమ పాపాలు తొలగిపోతాయని నమ్మేలా చేయబడుతున్నారు.లిదీనికంటే అజ్ఞానం ఏముంటుంది ? అయినా మన ప్రభుత్వం బాధ్యత వహించదు. ప్రజలకు ఇవి తప్పుడు నమ్మకాలు అని చెప్పే ప్రయత్నం కూడా చేయదు. డా.బి.ఆర్.అంబేడ్కర్ ఆలోచనా విధానం వర్థిల్లాలి.

## కేయూలో ప్రొఫెసర్ల వయోపరిమితి నిర్ణయాన్ని స్వాగతిస్తు సీఎం రేవంత్‌కు పాలాభిషేకం



**కేయూ క్యాంపస్, (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో పనిచేస్తున్న అధ్యాపకుల రిటైర్మెంట్ వయోపరిమితి అరవై సంవత్సరాల నుండి అరవైఐదు సంవత్సరాలకు పెంచడాన్ని కే.యూ పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, డా,,చిర్ర రాజు గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకంతో వారికి ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ శనివారం కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ఆఫీస్ నందు వివిధ డిపార్ట్మెంట్స్ ప్రొఫెసర్ల బృందం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రివర్గానికి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కి కృతజ్ఞతలు తెలిపారు.అధ్యాపకుల వయోపరిమితి పెంచడం వల్ల సీనియర్ ప్రొఫెసర్స్ లను పరిశోధన విభాగంలోనూ,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించవచ్చని తెలిపారు, నేషనల్, ఇంటర్నేషనల్ లెవెల్ లో మంచి ర్యాంకింగ్ పొందవచ్చు అని తెలిపారు. అధ్యాపకుల వయో పరిమితి పెంచిన విధంగా యూనివర్సిటీలో ఖాళీలను కూడా భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలో డెభై ఐదు శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ,ప్రస్తుతం ఇరవై ఐదు శాతం మాత్రమే పనిచేస్తున్నారన్నారు. యూనివర్సిటీల్లో సుమారుగా రెండు వేల ఐదు వందల మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు కాంట్రాక్టు మరియు పార్ట్ టైం పద్ధతిలో పనిచేస్తున్నారని వారికి ఉద్యోగ భద్రతను కల్పించి యూనివర్సిటీలను బలోపేతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కేయూ పాలక మండలి సభ్యురాలు డాక్టర్ రమాదేవి, డాక్టర్ శాస్త్రి,డా,,రాధిక రాణి,డా,,పి వెంకటయ్య, డాక్టర్ భార్గవి శర్మ, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సంకినేని వెంకట్ వివిధ డిపార్ట్మెంట్స్ శాఖధిపతులు తదితరులు పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హలో మాదిగ ఛలో హైదరాబాద్

వేల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శన వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**వరంగల్, ఫిబ్రవరి 1 (జై భీమ్ న్యూస్) :**

స్థానిక వరంగల్ జిల్లా కాశిబుగ్గ అంబేద్కర్ సెంటర్ వద్ద పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న పిలుపుమేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించబోయే లక్షల డప్పులు వేల గొంతుల వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 07 న హైదరాబాద్ లో జరుగు లక్షల డప్పులు వేల గొంతుల మాదిగల భారీ సాంస్కృతిక మహా ప్రదర్శనకు జిల్లాలో ఉన్న ప్రతి మాదిగ బిడ్డలు పార్టీలకు అతీతంగా తరలిరావాలని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సామాజిక న్యాయమని సబ్బండ వర్గాల ప్రజలు ప్రజాస్వామిక వాదులు మద్దతు తెలుపుతున్నారని అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై ప్రతి మాదిగ డప్పును భుజాన వేసుకొని సిద్ధపడి రావాలని పిలుపునిచ్చారు.




## ఆపరేషన్ స్మైల్ ద్వారా 161 చిన్నారులకు విముక్తి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**హనుమకొండ, (జై భీమ్ న్యూస్)**




ఆపరేషన్ స్మైల్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న 161 చిన్నరులకు విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.గత నెల జనవరి మొదటి తారీఖు నుండి నెలాకరు వరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్, కార్మిక శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో బాల కార్మికులు, బడి మానేసిన 161 మంది బాలబాలికలను గుర్తించి వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించడం జరిగింది.ఇందులో 137 మంది బాలలు, 24మంది బాలికలు వున్నారు. బాలల సంరక్షణ గృహానికి తరలించిన వారిలో తెలంగాణకు చెందిన 92, ఇతర రాష్ట్రాలకు 69మంది చిన్నారులు ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. ఈ తనిఖీల్లో చిన్నారులచే పనులు చేయించుకుంటున్నా ఏడుగురు షాపు యజమానులపై కేసులు ఏడు కేసులు నమోదు కాబడ్డాయి. అలాగే ఈ తనిఖీల్లో ఉత్తరప్రదేశ్ చెందిన బాలికను దర్పణ్ యాప్ ద్వారా గుర్తించి బాలికను తల్లిదండ్రులకు అప్పగించదమైనదని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ తనిఖీలు కొనసాగుతాయని. ఎవరైనా చిన్నారులతో వెట్టి చాకిరీ చేయించుకునే యాజమానుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై బాలల న్యాయ చట్టం అనుసరించి చిన్నారులను పనిలో పెట్టుకున్న యాజమాన్యంకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, 50వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## పంచాయితీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, ఫిబ్రవరి 1 (జై భీమ్ న్యూస్) :**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో భాగంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు ఎంపిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయితీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి అని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 317 గ్రామపంచాయతీలు 11 మండలాలు, 2754 వార్డులు, 2754 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని, ఇట్టి 317 గ్రామపంచాయతీలకు జరగబోవుచున్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో మొత్తం పురుషుల ఓట్లు 1,88,047 కు గాను స్త్రీల ఓట్లు 1,95,067 , ఇతరులు 10 ఉన్నారని, జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సెన్సిటీవ్, హైపర్ సెన్సిటీవ్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, గతంలో జరిగిన పొరపాట్లను పునరావృత్తం కాకుండా చూసుకోవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడమైనది. ఈ సమావేశములో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకాలపై ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం మాత్రమే సంబంధిత పథకాలకు అర్హులను ఎంపిక చేసి, సరైన నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించడమైనది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో సప్లమెంటరీ ఓటర్ లిస్టు ప్రకారంగా ఫైనల్ ఓటర్ లిస్ట్ అనుసరించి మ్యాపింగ్ చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడమైనది. ఈ కార్యక్రమనికి జెడ్పి సీఈఓ రాంరెడ్డి, డిపిఓ కల్పన, డి ఆర్ డిఓ కౌసల్య దేవి, హౌసింగ్ పీడీ గణపతి, సంబంధిత ఎంపీడీఓలు, ఎంపీఓలు, సంబంధిత మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాల కరపత్రాల విడుదల




**వరంగల్, ఫిబ్రవరి 1 (జై భీమ్ న్యూస్) :**

ఫిబ్రవరి 9, 10 తేదీల్లో జరగనున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాలను విజయవంతం చేయాలని కోరుతూ శివనగర్ తమ్మెర భవన్ లో ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యాలయంలో లో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యదల్లా శరత్ మాట్లాడుతున్న విద్యార్థులకు సమావేశాల ప్రాముఖ్యతను వివరిస్తూ కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యార్థి సమస్యలు నూతన విద్యా విధానం విద్యార్థి హక్కులు వంటి అంశాలపై జాతీయ స్థాయిలో చర్చించేందుకు ఈ సమావేశాలు ముఖ్యమైన వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి హరీష్ సాగర్ శివ నాయకులు పాల్గొన్నారు.

## లింక్ ద్వారా వచ్చిన మేసేజ్ నమ్మి డబ్బులు పంపించి మోసపోయిన వ్యక్తి

అపరిచితులు పంపించిన మేసేజ్ లను నమ్మవద్దు
ఇన్స్పెక్టర్ ఈ హరికృష్ణ

**వరంగల్, ఫిబ్రవరి 1 (జై భీమ్ న్యూస్) :**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కమలపూర్ మండలం పంగిడిపల్లె గ్రామానికి చెందిన అన్నారపు పవన్ కళ్యాణ్(21) తండ్రి సాయిలు బిటెక్ ఫైనల్ ఇయర్ చదువు తున్నాడు. ఇతనికి ఈ నెల 18న టెలిగ్రామ్ యాప్ ద్వారా కాంటెంట్ స్క్వేర్ అనే అడ్రస్ నుంచి ఒక మెసేజ్ వచ్చినది. అందులో వారు 78,530 రూపాయలు డిపాజిట్ చేస్తే 3 లక్షలు వస్తాయని చెప్పడంతో ఒకసారి ఆ డబ్బులను పంపించినాడు, ఆ తరువాత రెండోసారి 1,70,743/- రూపాయలు పంపించి మొత్తంగా అతను 2,49,273/- రూపాయలు సైబర్ నేరస్తుల మాట విని పంపించి మోసపోయానని గ్రహించి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఈ. హరికృష్ణ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కమలాపూర్ తెలిపారు.

## వరంగల్ జిల్లాలో టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

**వరంగల్, ఫిబ్రవరి 1 (జై భీమ్ న్యూస్) :**

చింతల్, ఐనవోలు ప్రాంతలలో అక్రమంగా నిల్వ ఉంచిన 20 క్వింటాల రూ.50,250/- విలువ గల పిడిఎస్ బియ్యం, శివనగర్ ప్రాంతంలో 14 వేల విలువైన నిషేదిత గుట్కా ప్యాకెట్లు పట్టుకున్నట్లు, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి స్థానిక పోలీసులకు అప్పగించినట్లు ఇన్స్పెక్టర్ బాబులల్ తెలిపారు.

## బడ్జెట్ పోలవరానికి రూ. 12,157.53 కోట్లు

అమరావతి : కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయింపును ప్రస్తావించారు. పోలవరానికి రూ. 12,157.53 కోట్లను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. శనివారం 2025-26 వార్షిక బడ్జెట్‌ను కేంద్ర మంత్రి లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దాదాపు గంట 15 నిమిషాల పాటు కొనసాగిన బడ్జెట్ ప్రసంగంలో కీలక ప్రాజెక్టులపై నిధుల కేటాయింపును వెల్లడించారు. ఇందులో భాగంగా గతంలో ప్రకటించిన విధంగా పోలవరానికి నిధుల కేటాయింపును బడ్జెట్‌లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టును ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల మధ్య నుంచి వెళ్లే గోదావరి నదిపై బహుళార్థక ప్రాజెక్టుగా నిర్మిస్తున్నారు.

జై భీమ్ POWER OF PEOPLE

# విశాఖలో దారుణం

**ఆన్లైన్ గేమ్స్ ఆడొద్దని చెప్పినందుకు కన్నతల్లిని దారుణంగా హత్య చేసిన కొడుకు**

**హైద్రాబాద్, ఫిబ్రవరి 1 (జై భీమ్ న్యూస్) :**



విశాఖపట్నం మల్కాపురం కోస్ట్ గార్డ్ క్వార్టర్స్ లో అర్ధరాత్రి హత్య జరిగింది. కోస్ట్ గార్డ్ కమాండెంట్ గా పనిచేస్తున్న బల్బీర్ సింగ్ పెద్ద కుమారుడు అన్మోల్ సింగ్ ఆన్లైన్ గేమ్స్ కు అలవాటు పడ్డంతో మొబైల్, లాప్టాప్ ను తల్లి అల్కా సింగ్ తీసుకుంది. లాప్టాప్, మొబైల్ తనకు ఇవ్వాలంటూ తల్లితో గొడవపడ్డాడు. ఈ ఘర్షణలో సమీపంలో ఉన్న కత్తి తీసి తల్లి అల్కా సింగ్ పై విచక్షణ రహితంగా దాడి చేయడం తో తల్లి అక్కడికక్కడే మృతి చెందడంతో తలుపు తాళాలు వేసి కొడుకు అక్కడి నుంచి పరారయ్యాడు. మల్కాపురం పోలీసులు నిందితను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.

# వైద్యులు అవ్వాలనుకునే వారికి శుభవార్త..!

**ఐదేళ్లలో 75 వేల సీట్ల పెంపు..!!**

**హైద్రాబాద్, ఫిబ్రవరి 1 (జై భీమ్ న్యూస్) :**

వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. దేశవ్యాప్తంగా వైద్య సీట్లను పెంచబోతున్నట్లు వెల్లడించారు. ఈమేరకు శనివారం ప్రకటించిన కేంద్ర బడ్జెట్-2025లో ఆమె పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుంచి సంవత్సరానికి కనీసం 10 వేలు చొప్పున పెంచేందుకు కేంద్రం సిద్ధమైందన్నారు. ఇలా లిరానున్న ఐదేళ్లలో 75 వేల సీట్లు పెంచుతామన్నారు. మరోవైపు, దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 23 ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ (ఐఐటీ)కు కూడా నిర్మలమ్మ గుడ్న్యూస్ చెప్పారు. దేశవ్యాప్తంగా ఉన్న 23 ఐఐటీలలో అదనపు మౌలిక సదుపాయాలు కల్పించాలని నిర్ణయించారు. పదేళ్ల కిత్రం ఐఐటీ సీట్ల సంఖ్య 65 వేలు ఉండగా.. ప్రస్తుతం 1.35 లక్షలకు చేరింది. అంటే దాదాపు 100శాతానికిపైగా పెరిగింది. ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అదనపు మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. ముఖ్యంగా 2014 తర్వాత ప్రారంభించిన ఐదు ఐఐటీలలో అదనంగా 6,500 మంది విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా ప్రణాళికలు వేశారు. నైపుణ్యాభివృద్ధి, ఉన్నత విద్యలో పెట్టుబడులపై దృష్టిసారించడంలో భాగంగా దేశవ్యాప్తంగా ఐదు నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలను స్థాపించనున్నట్లు సీతారామన్ తెలిపారు. 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్'కు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునేందుకు, అందుకనుగుణంగా యువతను సన్నద్ధం చేయడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సుమారు రూ.500 కోట్లతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ను ఏర్పాటుచేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# మన భవిష్యత్తు కోసం చిత్తడి నేలల పరిరక్షణ

**హైద్రాబాద్, ఫిబ్రవరి 1 (జై భీమ్ న్యూస్) :**

జీవ వైవిధ్య పరిరక్షణలో చిత్తడి నేలల పాత్ర అద్వితీయమైనదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. ఫిబ్రవరి 2న చిత్తడి నేలల (వెట్ ల్యాండ్స్) పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ తన భావాలను పంచుకున్నారు. చిత్తడి నేలలు జీవ వైవిధ్యానికి ఆలవాలంగా వున్నాయి. కాలుష్య తీవ్రత కారణంగా పర్యావరణ అసమతుల్యతతో తలెత్తే దుష్ప్రభావాలను అరికట్టడంలోనూ, నీటి నాణ్యతను పెంచడంలోనూ చిత్తడి నేలలు వడపోత వ్యవస్థగా పనిచేస్తున్నాయి. అరుదైన మత్స్య, వృక్షజాతుల జీవనానికి తోడ్పాటునందించడంతో పాటు వరదలను నియంత్రిస్తూ, దేశ, విదేశీ పక్షులకు ఆవాసాన్ని కల్పిస్తూ, చిత్తడి నేలలు ఈ పర్యావరణానికి ఎంతో మేలు చేస్తున్నాయి. సాగు, తాగు నీటి అవసరాలను తీరుస్తూ మానవాళికి జీవనభద్రతను కల్పిస్తున్నాయి" అని మంత్రి సురేఖ తెలిపారు. చిత్తడి నేలలకున్న ఈ ప్రాధాన్యత దృష్ట్యా భారతదేశం 1982లో చిత్తడి నేలల పరిరక్షణకు ఉద్దేశించిన రామ్సార్ కన్వెన్షన్ లో చేరిందని మంత్రి సురేఖ తెలిపారు. ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ యునెస్కో ఆధ్వర్యంలో ఈ ఏడాది 'మన భవిష్యత్తు కోసం చిత్తడి నేలల పరిరక్షణ' అనే నేపథ్యంతో ప్రపంచవ్యాప్తంగా సహజ ఆవాసాలైన చిత్తడి నేలల పరిరక్షణ కోసం అన్ని దేశాలు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని మంజీర రిజర్వాయర్, పాకాల సరస్సు, కిన్నెరసాని రిజర్వాయర్, రామప్పా సరస్సు, అమీన్ పూర్ సరస్సులను చిత్తడి నేలలుగా గుర్తించినట్లు మంత్రి సురేఖ తెలిపారు. మార్గదర్శకాలను అనుసరించి వీటిని త్వరలోనే నోటిఫై చేస్తామన్నారు. తెలంగాణ వ్యాప్తంగా వున్న చిత్తడి నేలలను గుర్తించి, వాటి పరిరక్షణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తున్నామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం త్వరలో రూపొందించనున్న ఎకో టూరిజం పాలసీలోనూ చిత్తడి నేలల సైట్లకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. చిత్తడి నేలల పరిరక్షణలో ప్రభుత్వ కృషికి తోడు ప్రజల సహకారం అవసరమని మంత్రి సురేఖ పేర్కొన్నారు.

# కేటీఆర్‌కు ఘన స్వాగతం

**వికారాబాద్,ఫిబ్రవరి1(జై భీమ్ న్యూస్):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిగి నియోజకవర్గంలో పర్యటించారు. పూడూరు మండలం సోమన్‌గుర్తి గేటు వద్ద కేటీఆర్‌కు ఘన స్వాగతం లభించింది. కేటీఆర్‌కు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి**

**ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ**

**ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ**







**హన్మకొండ, ఫిబ్రవరి 1 (జై భీమ్ న్యూస్) :**

శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ పి.ప్రావీణ్య ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోల్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్నీ, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంకు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్యమాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 24 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టం గా అమలు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, ఆర్డీఓలు రమేష్ రాథోడ్, కే నారాయణ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశాయిపేటలో దళిత భూములు కబ్జా అవుతున్నాయి

## ఏమాత్రం పట్టించుకోని ప్రభుత్వం

**వరంగల్, ఫిబ్రవరి 1 (జై భీమ్ న్యూస్) :**

దేశాయిపేటలోని 304 305 308 దళితుల భూములు కబ్జా చేసి ఎత్తయిన భవనాలు కట్టి అమ్ముతున్న ఏమాత్రం చీమకుట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు దళితులు అంటే అంత చులకన దళితుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న ప్రభుత్వ అధికారులు మరియు ప్రభుత్వం కబ్జాదారులు విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ దళితుల భూములు ఇనాం భూములు పట్టాలు ఇచ్చినవి సీలింగ్ భూములు అన్ని కబ్జాలు చేసుకుంటూ వీళ్లు దళితులేగా మమ్ములను ఎవరు ఆపేది అంటూ దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారు భేద నిరుపేద అయినటువంటి దళితులు కొని కట్టుకునే అంత స్తోమత లేక కూలి నాలి చేసుకుంటూ కిరాయి ఉంటూ జీవనం సాగిస్తున్నారు ఆబాది భూములు సీలింగ్ భూములు దళిత భూములు నిర్మాణం కొరకు ఇచ్చినవి కోట్లల్లో విలువచేసే భూములు కనీసం పది గజాల జాగా మిగలకుండా కబ్జాల చేస్తున్న కబ్జాదారులు ఇకనైనా ప్రభుత్వం స్పందించి దళితుల భూములు దళితులకు పట్టాలు ఇచ్చే విధంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించి సహకరించాలని తెలియజేస్తున్నాము.



# కేంద్ర బడ్జెట్‌లో.. తెలంగాణకు అన్యాయం జరిగింది

వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్, ఫిబ్రవరి 1 (జై భీమ్ న్యూస్) :**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్ననే దక్కిందని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను తన రాజకీయ అవసరాలకే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు విమర్శించారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదని పేర్కొన్నారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు ఉన్న బీహార్ రాష్ట్రానికి బడ్జెట్లో అత్యధిక ప్రాధాన్య మిచ్చిందని పేర్కొన్నారు. ఇలాంటి వైఖరితో వికసిత్ భారత్ సాధ్యమవుతుం దా..? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన అంశాలకు కూడా బడ్జెట్లో మొండి చేయి చూపారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం విన్నవించిన ప్రతిపాదన లను పరిగణనలోకి తీసుకోకపోవడం కేంద్ర ప్రభుత్వాధమన నీతి బయటపడుతుందన్నారు. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశపెట్టడం బాధాకరం అన్నారు. బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? ఈ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? అని నిలదీశారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపీలు ఉండి రాష్ట్రానికి ఏం సాధించారని ప్రశ్నించారు. వారంతా పూర్తిగా వైఫల్యం చెందారని, తెలంగాణకు ఒక్కటంటే ఒక్క పెద్ద ప్రాజెక్టును కూడా సాధించలేక పోవడం వారి అసమర్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించలేకపోయారని ఆరోపించారు. రాష్ట్రానికి ఇండియన్ ఐఐఎం, ట్రిపుల్ ఐటీ, నవోదయ, సైనిక్ స్కూల్స్ ఇవ్వాలని ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నా బడ్జెట్లో వాటి ప్రస్తావనే లేదన్నారు. కరీంనగర్ నుంచి ప్రాతిని ధ్యం వహిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించి ఏ ఒక్క ప్రాజెక్టు సాధించలేకపోయారని విమర్శించారు.

# అందరినీ ఆశ్చర్యపరిచిన ప్రిన్సిపాల్




ఉద్యోగులతో పాటు క్లీన్ అండ్ గ్రీన్ లో పాల్గొన్న ప్రిన్సిపాల్ ఎన్ రమణ
కేయూ కో ఎడ్యుకేషన్ కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్

**కేయూ క్యాంపస్, ఫిబ్రవరి 1 (జై భీమ్ న్యూస్) :**

కాకతీయ యూనివర్సిటీ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఆవరణలో చెత్త చెదారాన్ని తొలగించారు. పిచ్చి మొక్కలను తొలిగించి కళాశాల పరిసరాలను శుభ్రం చేశారు. అలాగే కళాశాల భవనంలోని బూజును తొలిగించారు. ఉద్యోగులతో పాటు స్వయంగా క్లీన్ అండ్ గ్రీన్ లో పాల్గొని మన పనిని మన శుభ్రతను మనమే నిర్వహించుకోవాలనే నిర్వచనాన్ని విశ్వవిద్యాలయానికి తెలియపరచి బూజు కర్రతో కళాశాల భవన ఉపరితలాన్ని శుభ్రం చేసిన ప్రిన్సిపాల్ ఎం రమణ కళాశాల పరిశుభ్రతలో మనందరం బాధ్యతను పాటించాలని సాంకేతిమిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. రమణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి. నేతాజీ, డాక్టర్ ఎన్.సుజాత, సూపరింటెండెంట్ బొల్నేపాక ప్రభాకర్, డాక్టర్ సంగాల ఎప్రామ్రాజ్, మంద శ్యాం, ఇంద విజయైవు, గౌతమి, లావణ్య, నర్మద, సంగాల నాగరాజు, మంద కిశోర్, యూనిస్, పవన్ ఇతర అధ్యాపకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థులకు శుభవార్త

ఏటా పదివేల సీట్లు పెంచేలా ప్రతిపాదనలు
రానున్న ఐదేళ్లలో 75వేల సీట్లక బడ్జెట్‌లో గ్యారెంటీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(జై భీమ్ న్యూస్):**

వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. దేశవ్యాప్తంగా వైద్య సీట్లను పెంచబోతున్నట్లు వెల్లడించారు. ఈమేరకు శనివారం ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లో ఆమె పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుంచి సంవత్సరానికి కనీసం 10 వేలు చొప్పున పెంచేందుకు కేంద్రం సిద్ధమైందన్నారు. ఇలా రానున్న ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లు పెంచుతామని అన్నారు. మరోవైపు, దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 23 ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ (ఐఐటీ)కు కూడా నిర్మలమ్మ గుడ్‌న్యూస్ చెప్పారు. ఆయా ఐఐటీలలో సీట్ల సంఖ్యను రానున్న 10 ఏళ్లలో వందశాతం పెంచుతామన్నారు. 2014 తర్వాత ఏర్పాటుచేసిన ఐదు ఐఐటీల్లో అదనపు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, తద్వారా సుమారు 6,500 మంది విద్యార్థులకు మేలు జరుగుతుందని సీతారామన్ వెల్లడించారు. నైపుణ్యాభివృద్ధి, ఉన్నత విద్యలో పెట్టుబడులపై దృష్టిసారించడంలో భాగంగా దేశవ్యాప్తంగా ఐదు నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలను స్థాపించనున్నట్లు సీతారామన్ తెలిపారు. 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్'కు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునేందుకు, అందుకనుగుణం గా యువతను సన్నద్ధం చేయడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సుమారు రూ.500 కోట్లతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఎడ్యుకేషన్‌ను ఏర్పాటుచేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్‌కు రూపకల్పన

మీడియా సమావేశంలో నిర్మలా సీతారామన్ వెల్లడి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(జై భీమ్ న్యూస్):**

వికసిత్ భారత్ లక్ష్యంగా 2025-2026 ఆర్థిక సంవత్సర బ్జడెట్- రూపొందించామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. పార్లమెంట్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది బడ్జెట్‌లోవ్యవసాయ, వైద్య రంగాలకు పెద్దపీట వేశామని తెలిపారు. విద్యారంగానికి కూడా భారీగా కేటాయింపులు చేశామన్నారు. ఇందులో ముఖ్యంగా 6 రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చాంమని స్పష్టం చేశారు.అలాగే.. ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చామని.. పన్నుల విధానాన్ని మరింత సులభతరం చేశామని తెలిపారు. రూ.12 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న ఉద్యోగులకు ఊరట కల్పించామన్నారు. ఇన్ కమ్ ట్యాక్స్ పెంపుతో మిడిల్ క్లాస్ వర్గాలకు మేలు జరుగుతోందని పేర్కొన్నారు. రూ.8 లక్షల వార్షికాదాయం ఉన్నవారు ఇప్పటి వరకు రూ.30 వేలు పన్ను కట్టేవారని.. ఇకపై ఏమి కట్టనక్కర్లేదని క్లారిటీ ఇచ్చారు. వ్యవసాయ రంగానికి అన్ని విధాలుగా అండగా ఉన్నామని.. విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్ని రకాల మార్పులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. పెట్టుబడి సాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతుకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపర్చామన్నారు. ఈ బ్జడెట్లో విద్యుత్ తయారీ, పంపిణీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. పెరుగుతోన్న అవసరాలకు తగినట్లు విద్యుదుత్పత్తి, పంపిణికి ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. వేతన జీవులకు భారీ ఊరట కల్పిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌లో కీలక ప్రకటన చేశారు. కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఎలాంటి పన్నూ చెల్లించనక్కర్లేదని వెల్లడించారు. దీనివల్ల అదనంగా కోటి మందికి పైగా ప్రజలకు పన్ను భారం నుంచి ఊరట లభించిందని తెలిపారు. ఆదాయ పన్ను శ్లాబుల సవరణలతో ప్రజల చేతుల్లో సరిపడా డబ్బులు ఉండేలా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో రూ.8 లక్షల ఆదాయం ఉన్నవారు ఇప్పటివరకు రూ.30వేలు పన్ను కట్టేవారు. ఇకపై ఏమీ కట్టనక్కర్లేదు. అలాగే మిగతా శ్లాబుల్లో ఉన్నవారికీ ఊరట కల్పించాం. రూ.12 లక్షల వరకు ఆదాయంపై రిబేట్ పెంపుతో కోటి మందికి పైగా ప్రజలు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని నిర్మలమ్మ వెల్లడించారు. 'ఆర్థికవ్యవస్థలోని ప్రతీ అంశాన్నీ స్పృశించేలా బడ్జెట్‌ను రూపొందించాం. ఖర్చు చేసే ప్రతీ రూపాయి విషయంలో అత్యంత వివేకంతో వ్యవహరించాం. వ్యవసాయ రంగానికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నాం. విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్నిరకాల మార్పులకు శ్రీకారం చుట్టాం. పెట్టుబడి సాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతులకు మద్దతు ఇస్తున్నాం. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపరిచాం. ఈ బ్జడెట్‌లో విద్యుత్ తయారీ, పంపిణీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. పెరుగుతున్న అవసరాలకు తగినట్లు విద్యుదుత్పత్తి పంపిణీకి ప్రాధాన్యమిచ్చాం.

# ఎమ్మెల్సీ ఎన్నికలపై పొలిటికల్ పార్టీలతో సమీక్ష




**వరంగల్, ఫిబ్రవరి 1 (జై భీమ్ న్యూస్) :**

నల్గొండ-ఖమ్మం-వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాగంగా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో పొలిటికల్ పార్టీలతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నోటిఫికేషన్ ఫిబ్రవరి 3, 2025న వెలువడనున్నందున ఎన్నికల నిర్వహణకు పొలిటికల్ పార్టీల నాయకులు సహకరించాలి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఫిబ్రవరి 3 నుండి 10 వరకు జరుగునని, ఫిబ్రవరి 11న స్క్రూటీని, ఫిబ్రవరి 13న ఉపసంహరణ ఉంటుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 నుండి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగునని, ఎమ్మెల్సీ కౌంటింగ్ మార్చి 3న నల్గొండలో నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల ప్రక్రియ అంతయు మార్చి 8 వరకు పూర్తి అవుతుందన్నారు. ఎన్నికల కమిషన్ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారంగా ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని మండలాల వారిగా మొత్తం పోలింగ్ స్టేషన్లు 13 కలవని, ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషన్ మొత్తం ఓట్లు 2304కి గాను పురుషులు 1443, స్త్రీలు 861 గా, ఇతరులు 10 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి, ఎలక్షన్ డీటీ రంజిత్, పొలిటికల్ పార్టీల నేతలు బి.ఎస్.పి అనిల్ కుమార్, బిజెపి హరిశంకర్, టిడిపి కే శ్యామ్ వైఎస్ఆర్ సిపి ఎన్ రజినీకాంత్, కాంగ్రెస్ పార్టీ నుండి ఎండి నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌పై ఎంపీడీఓకి స్వంత గ్రామస్థుల ఫిర్యాదు



**హైద్రాబాద్, ఫిబ్రవరి 1 (జై భీమ్ న్యూస్) :**

అక్బరపేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామంలో బక్కి భాగ్యలక్ష్మి-వెంకటయ్యలు రైతుల పేరు మీద వచ్చిన కళ్ళలను అక్రమంగా రైతులకు తెలియకుండా వాళ్ళ సంతకాలు ఫోర్జరీ చేసి కళ్ళలను వేరే వారికి ఇష్టానుసారంగా అమ్ముకుంటున్నారని గ్రామంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ? సంఘటన స్థలానికి చేరుకున్న బక్కి వెంకటయ్య అక్కడికి వచ్చిన రైతులను,మీడియా ప్రతినిధిని బెదిరిస్తూ నన్ను ఏం చేయలేరు అంటూ అసభ్యంగా మాట్లాడటం జరిగింది. దింతే అక్కడ ఉన్న గ్రామస్థులంతా ఒక్క సరికి ఆగ్రహానికి గురై బక్కి వెంకటయ్యని పట్టుకుని నిలదీశారు. దీంతో ఘర్షణ వాతావరణంగా మరీనా గ్రామపంచాయతీ వద్దకు చేరుకున్న పోలీసులు అక్కడ ఉన్న వారిని అడ్డుకున్నారు. దీంతో మాకు ఎస్సీ,ఎస్టీ కామిషన్ చైర్మన్ నుండి న్యాయం చేయాలని గ్రామంలో ఉన్న ప్రజలు డిమాండ్ చేస్తూ ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారు.

# కేయూ నూతన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రంకు గుమ్మడి అభినందనలు



**హన్మకొండ, ఫిబ్రవరి 1 (జై భీమ్ న్యూస్) :**

కాకతీయ విశ్వవిద్యాలయం నూతన రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ వి. రామచంద్రంకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బచ్చన్నపేట మండలం సాల్వాపూర్ అనే మారుమూల ప్రాంతంలో పేద దళిత కుటుంబంలో జన్మించి, చిన్నతనం నుండే ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని ఉన్నత విద్యను అభ్యసించి శనివారం రోజున కాకతీయ విశ్వవిద్యాలయంకు రిజిస్ట్రార్ కావడం అభినందనీయమని గుమ్మడి నర్సయ్య అన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏ.ఐ.యు.కె.ఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్రన్న, రాష్ట్ర నాయకులు జగ్గన్న, కేయూ పరిశోధక విద్యార్థి, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్, రాష్ట్ర నాయకులు కావ్య, బాలు, అనూష, పృధ్వీరాజ్, వంశీ, సంగీత పవన్ కళ్యాణ్, సంగీత, గణేష్, శ్రీజ, జ్యోతి, సాధన, మానస, సాత్విక, చందన తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ POWER OF PEOPLE

# వేతన జీవులకు భారీ ఊరట

**12 లక్షల వరకు పన్ను మినహాయింపు**
**కొత్త ఆదాయచట్టంపై వచ్చే వారం బిల్లు**
**బడ్జెట్‌లో ప్రకటించిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(జై భీమ్ న్యూస్) :**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యతరగతి, వేతన జీవులకు శుభవార్త చెప్పారు. కొత్త పన్నువిధానంలో రూ.12 లక్షల ఆదాయం వరకు ఎటువంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం ఉండదని ప్రకటించారు. దీంతోపాటు ఆ విధానంలో శ్లాబ్‌లను కూడా మార్చారు. దీనికి మరో రూ.75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ కలిపితే రూ.12,75,000 వరకు పన్ను ఉండదు. కొత్త పన్ను విధానంలో మార్చిన శ్లాబ్‌లు.. ఈ విధంగా ఉన్నారు. రూ.0-4 లక్షలు - సున్నా, రూ.4-8 లక్షలు - 5 శాతం, రూ.8-12 లక్షలు - 10శాతం, రూ.12-16 లక్షలు - 15శాతం, రూ.16-20 లక్షలు - 20శాతం, రూ.20-24 లక్షలు - 25శాతం, రూ..24 లక్షల పైన 30 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కొత్త పన్ను ప్రకటనతో ప్రస్తుతం రూ.12 లక్షల ఆదాయం వరకు ఉన్నవారికి అత్యధికంగా రూ.80,000 వరకు మిగిలే అవకాశం ఉంది. గతంలో కొత్త పన్ను విధానం ప్రకారం రూ.15 లక్షల ఆదాయం దాటితే వారు ఏకంగా 30శాతం పన్ను చెల్లించాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు రూ.16-20 లక్షలు, రూ.20-24 లక్షలు, రూ.24 లక్షలు ఆ పైన కొత్త శ్లాబ్‌లను తీసుకొచ్చారు. దీంతో రూ.24 లక్షల ఆదాయం దాటితేనే 30శాతం పన్ను పడుతుంది. దీంతో గతంలో రూ.15-24 లక్షల మధ్య బ్రాకెట్లో ఉన్నవారికి లబ్ది చేకూరనుంది. ఈ ప్రకటనతో 'మధ్యతరగతిపై పన్ను భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది, దీని వల్ల చేతుల్లో ఎక్కువ డబ్బు ఉంటుంది.' అని ఆర్థిక మంత్రి సీతారామన్ పార్లమెంటులో మాట్లాడుతూ చెప్పారు. గృహ వినియోగం, పొదుపు, పెట్టుబడిపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. తగ్గించిన స్లాబ్ రేట్లతోపాటు, సాధారణ ఆదాయంలో రూ.12 లక్షల వరకు సంపాదించే వ్యక్తులకు పన్ను నుంచి మినహాయింపు పొందుతారు. ఫలితంగా ఈ ఆదాయంలో ఉన్న పన్ను చెల్లింపుదారులు ఎటువంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఉదాహరణకు, రూ. 12 లక్షల ఆదాయం ఉన్న వ్యక్తికి రూ. 80,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది, ఇది ప్రస్తుత పన్ను నిర్మాణం ప్రకారం చెల్లించాల్సిన పన్నులో 100? తగ్గింపు ఉంటుంది. అదేవిధంగా రూ. 18 లక్షలు సంపాదించే వ్యక్తికి రూ. 70,000 తగ్గింపు లభిస్తుంది. అయితే రూ. 25 లక్షల ఆదాయం ఉన్న పన్ను చెల్లింపుదారుకు రూ. 1,10,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది. పన్ను చెల్లింపుదారులకు స్పష్టమైన ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొత్త ప్రతిపాదనలు ప్రభుత్వానికి నష్టం కలిగిస్తాయి. మార్పుల ఫలితంగా ప్రత్యక్ష పన్నులలో (ఆదాయ పన్ను) రూ. 1 లక్ష కోట్ల నష్టం వాటిల్లుతుందని భావిస్తున్నారు. అదనంగా, కస్టమ్స్ సుంకాలు సహా పరోక్ష పన్నులు దాదాపు రూ. 2,600 కోట్ల నష్టం వాటిల్లుతుంది. పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించే లక్ష్యంతో ఈ కొత్త పన్ను ప్రతిపాదనలను అమలు చేయడానికి ప్రభుత్వం ఈ మొత్తాన్ని ఆదాయాన్ని వదులుకోవడానికి సిద్ధంగా ఉంది. పాత పన్ను విధానాన్ని మాత్రం ఆర్థిక మంత్రి ఈసారి కదిలించలేదు. దీని ప్రకారం రూ.2.5 లక్షల వరకు పన్ను లేదు. అక్కడినుంచి రూ.5 లక్షల వరకు 5 శాతం, రూ.5,00,001 నుంచి రూ.10 లక్షల వరకు 20 శాతం, ఆ తర్వాత నుంచి 30 శాతం పన్ను విధిస్తారు. ప్రజల చేతిలో నగదును పెంచేందుకు, కొత్త పన్ను విధానాన్ని ఆకర్షణీయంగా మార్చేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. దీనికి అదనంగా పన్ను శ్లాబులను మార్చడంతో ఉన్నత ఆదాయ వర్గాలను కూడా సంతృప్తి పర్చారు. మధ్యతరగతి వర్గాలు మిగులు ఆదాయాలను సేవింగ్స్, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్‌మార్కెట్లకు, రియల్ ఎస్టేట్ రంగానికి బూస్ట్ ఇవ్వొచ్చు. చాలాకాలంగా ఎదురుచూస్తున్న వేతన జీవికి ఇది తీపికబురు. ఈ సందర్భంగా ఆదాయ పన్ను విధానంలో సంస్కరణలకు కేంద్రం కీలక ముందడుగు వేసింది. వచ్చే వారం ఆదాయ పన్నుపై బిల్లును తీసుకురానున్నట్లు నిర్మలమ్మ తెలిపారు.'ముందు విశ్వాసం-తర్వాతే పరిశీలన' అనే విధానాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు వచ్చే వారం కొత్త ఆదాయ పన్ను బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నాం. ఈ బిల్లు ఆదాయ పన్ను విధానాన్ని మరింత సులభతరం చేస్తుంది. ప్రస్తుత ఆదాయ పన్ను నిబంధనల్లో సగానికి తగ్గిస్తాం. టీడీఎస్, టీసీఎస్‌ను కూడా క్రమబద్ధీకరిస్తాం' అని ఆర్థిక మంత్రి వెల్లడించారు.ఈ సందర్భంగా వృద్ధులకు నిర్మలమ్మ ఉపశమనం కల్పించారు. 'సీనియర్ సిటిజన్స్‌కు వడ్డీపై వచ్చే ఆదాయంపై టీడీఎస్ పరిమితిని రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంచుతున్నాం. ఇక, అద్దెలపై వచ్చే ఆదాయంపై టీడీఎస్‌ను రూ.2.4లక్షల నుంచి రూ.6లక్షలకు పెంచుతున్నాం' అని ఆర్థిక మంత్రి వివరించారు. ఇక, ఐటీ రిటర్నుల సమర్పణకు గడువును పెంచారు. ఏదైనా మదింపు సంవత్సరానికి అప్‌డేటెడ్ రిటర్నులు సమర్పించేందుకు ప్రస్తుతం ఉన్న రెండేళ్ల కాలపరిమితిని నాలుగేళ్లకు పెంచుతున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఉన్నత విద్య కోసం తీసుకునే రుణాలకు టీసీఎస్‌ను మినహాయిస్తున్నట్లు వెల్లడించారు. ఇన్‌కమ్ ట్యాక్స్‌లో ఉన్న అనవసర సెక్షన్లు తొలగిస్తామని స్పష్టం చేశారు. బిఎన్ఎస్ స్ఫూర్తితో కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ బిల్లు తీసుకొస్తామని, లిటిగేషన్లు తగ్గించేలా ఇన్‌కమ్ ట్యాక్స్ విధానం ఉంటుందని వివరించారు. మిడిల్ క్లాస్ ప్రజలను దృష్టిలో పెట్టుకొని వ్యక్తిగత పన్ను విధానం తీసుకొస్తామని ప్రకటించారు. టిడిఎస్ పై మరింత క్లారిటీ ఇస్తామని, సీనియర్ సిటిజన్స్‌కు టిడిఎస్ మినహాయింపులు ఉంటాయని అన్నారు. స్వయం సహాయక గ్రూపులకు గ్రామీణ్ క్రెడిట్ కార్డులు ఇవ్వడంతో పాటు 6 లైఫ్ సేవింగ్ మెడిసిన్స్‌పై పన్నుల తగ్గిస్తామన్నారు. ఇవి బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహకాల కోసం క్లీన్‌టెక్ మిషన్ ఏర్పాటు చేస్తామని, మరో 120 రూట్లలో ఉడాన్ పథకం అమలు చేయడంతో పాటు పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి 22 పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేస్తామన్నారు. ఇన్సూరెన్స్ రంగంలో వంద శాతం ఎఫ్ డిఐలకు అనుమతి ఉంటుందని, ప్రీమియం మొత్తాన్ని దేశంలోనే పెట్టుబడి పెట్టే విదేశీ సంస్థలకు అనుమతి ఇస్తామని నిర్మలా చెప్పారు.

## నిర్మలమ్మ బడ్జెట్‌కు ప్రధాని ప్రశంసలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(జై భీమ్ న్యూస్): కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం ప్రధాని మోదీ నిర్మలమ్మను ప్రశంసించినట్లు తెలుస్తుంది. పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రసంగం అనంతరం ప్రధాని మోదీ నిర్మలాసీతారామన్ కూర్చున్న ప్రదేశానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 'అందరూ మిమ్మల్ని ప్రశంసిస్తున్నారు. బడ్జెట్ చాలా బాగుంది' అని మోదీ ఆమెతో పేర్కొన్నట్లు తెలుస్తుంది. మరోవైపు.. బడ్జెట్ ప్రసంగంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్పందించారు. 'ప్రధాని నరేంద్ర మోదీ హృదయంలో మధ్యతరగతి ప్రజలకు ఎల్లప్పుడూ చోటు ఉంటుంది. ప్రతిపాదిత పన్ను మినహాయింపు ప్రకటన మధ్యతరగతి ప్రజల ఆర్థిక శ్రేయస్సును పెంపొందించడంలో దోహదపడుతుంది' అని ఆయన ట్వీట్ చేశారు.

# దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్





**గురజాడ మాటలతో బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతరామన్**
**రూ. 50,65,345 కోట్లతో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పన**
**వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..**
**12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ**
**చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం**
**రైతుల కోసం మరో కొత్త పథకం**
**కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా**
**50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్**
**అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ**
**సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు**
**50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత**
**వరుసగా ఎనిమిదవసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(జై భీమ్ న్యూస్):**

వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక బడ్జెట్2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటాయించింది. లోక్‌సభలో ఎనిమిదోసారి బడ్జెట్‌ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలను ఉటంకిస్తూ...బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబ డులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కుబడ్జెట్ లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్ లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్‌ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తు న్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బడ్జెట్‌లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్‌లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024-25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025-26కు అంచనా 6.3-6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా వికాస్‌కు వచ్చే ఐదేళ్లు సువర్ణవకాశం ఉంటుందన్నారు. మేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్షరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్ వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివిధ శాఖలకు కేటాయింపులు ఇలావున్నాయి. రక్షణ రూ. 4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధి రూ. 2,66,817 కోట్లు,హోం రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ. 1,71,437 కోట్లు, విద్య రూ. 1,28,650 కోట్లు,ఆరోగ్య రూ. 98,311 కోట్లు, పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు, ఐటి, టెలికం రూ. 95,298 కోట్లు, విద్యుత్ రూ. 81,174 కోట్లు, వాణిజ్య, పరిశ్రమలు రూ. 65,553 కోట్లు, సామాజిక సంక్షేమం రూ. 60,052కోట్లు, వైజ్ఞానికి విభాగాలకు రూ. 55,679 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఆదాయపన్ను నుంచి 22 శాతం, కేంద్ర ఎక్సైజ్ నుంచి 5 శాతం, జిఎస్టి, ఇతర పన్నుల నుంచి 18 శాతం, కార్పొరేషన్ పన్ను ద్వారా 17 శాతం కస్టమ్స్ ద్వారా... 4 శాతం, అప్పులతో కాని క్యాపిటల్ రిసిప్ట్స్ ద్వారా 1 శాతం, పన్నేతర ఆదాయం 9 శాతం, అప్పులు, ఇతర మార్గాల ద్వారా 24 శాతం ఆదాయం సమకూరుతుందని వివరించారు. వడ్డీ చెల్లింపులకు 20 శాతం,కేంద్ర ప్రభుత్వ పథకాలకు 16 శాతం,కీలక సబ్సిడీలకు 6 శాతం,రక్షణ రంగానికి 8 శాతం, రాష్ట్రాలకు పన్నులు, డ్యూటీల ద్వారా చెల్లింపుల్లో 22 శాతం, ఫెనాన్స్ కమిషన్, ఇతర బదిలీల ద్వారా 8 శాతం, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు 8 శాతం, ఇతర ఖర్చులకు 8 శాతం, పెన్షన్స్‌లకు 4 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. దాదాపు 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశిరచే ఈ కేంద్ర పద్దును ఆమె ప్రవేశపెట్టడం ఇది ఎనిమిదోసారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. అత్యధికసార్లు బడ్జెట్లను ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. ఆయన 10 పద్దులను పార్లమెంట్‌కు సమర్పించారు. ఆ తర్వాత పి.చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ వంటి వారున్నారు. నిర్మలా సీతారామన్ క్రమంగా వారి రికార్డులకు చేరువవుతున్నారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో వరుసగా అత్యధిక బడ్జెట్‌లను ప్రవేశపెట్టిన రికార్డును నిర్మలమ్మ కొనసాగిస్తున్నారు. ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళామంత్రి గానే కాకుండా.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. 2020-21లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 162 నిమిషాల పాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలిఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. అంతకంటే ముందు 2019-20 బడ్జెట్లో భాగంగా 137 నిమిషాల పాటు ఆమె చేసిన ప్రసంగం నిడివిపరంగా రెండో అతిపెద్దది. అంతకుముందు 2003-04బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జశ్వంత్‌సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. 2024-25 బడ్జెట్ ప్రసంగంలో పెద్ద పద్దును 86 నిమిషాల్లో (1 గంట 26 నిమిషాలు) ప్రవేశపెట్టారు. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో అదే అతి చిన్నది. కాగా నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 74 నిమిషాల పాటు ప్రసంగించారు.

# బడ్జెట్‌పై కాంగ్రెస్ పెదవి విరుపు

**బీహార్ ఎన్నికల కోసం మాత్రమే తాయిలాలు**
**ఎక్స్ వేదికగా జైరామ్ రమేశ్ విమర్శలు**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(జై భీమ్ న్యూస్):**

ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై విపక్ష కాంగ్రెస్ పెదవి విరిచింది. నాలుగు కీలక రంగాలను అభివృద్ధికి శక్తి ఇంజిన్లుగా పేర్కొనడంపై విమర్శలు గుప్పించింది. 'బడ్జెట్' రైలుకు అనేక ఇంజిన్లు ఉన్నాయని.. దీంతో ఇది కాస్త పట్టాలు తప్పిందని పేర్కొంది. 'వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, పెట్టుబడులు, ఎగుమతులు.. అనే నాలుగు ఇంజిన్ల గురించి ఆర్థికశాఖ మంత్రి మాట్లాడారు. అభివృద్ధికి ఇది శక్తి యంత్రాలుగా పని చేస్తాయన్నారు. కానీ, చాలా ఇంజిన్లు ఉన్న ఈ బడ్జెట్ పూర్తిగా పట్టాలు తప్పింది. త్వరలో బిహార్‌లో ఎన్నికలు జరగనున్నాయి. తమ ప్రయోజనాల కోసమే కేంద్రం ఆ రాష్ట్రంలో బొనాంజా ప్రకటించింది' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. మన్మోహన్‌సింగ్ హయాంలో అంతర్జాతీయ కంపెనీలు కోరుకున్న 2010 నాటి న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్‌ను నాడు అరుణ్ జైట్లీ సూచనల మేరకు భాజపా దెబ్బతీసిందని మరో పోస్టులో కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ అన్నారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను బుజ్జగించేందుకు.. తాజాగా ఆర్థిక మంత్రి చట్టాన్ని సవరించనున్నట్లు ప్రకటించారని ఆరోపించారు. బడ్జెట్‌పై కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ కూడా స్పందించారు. బడ్జెట్‌లో ఏ మాత్రం పస లేదని విమర్శించారు. గడిచిన పదేళ్లలో ఇదే అత్యంత బలహీనమైన బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. ఈ బడ్జెట్‌లో సామాన్యులకు మేలు చేసే అంశం ఏమున్నదని ప్రశ్నించారు. అదేవిధంగా మహా కుంభమేళాలో తొక్కిసలాటపై తాము పార్లమెంట్‌లో చర్చను కోరుకుంటున్నామని గౌరవ్ గొగోయ్ చెప్పారు. మహాకుంభమేళా తొక్కిసలాటపై చర్చకు డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు అందరం వాకౌట్ చేశామని, అయినప్పటికీ చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందా లేదా..? అనే విషయంలో తమకు ఎలాంటి సమాచారం లేదని ఆయన అన్నారు. సభలో చర్చ ద్వారానే ఏ విషయంలోనైనా నిజానిజాలు బయటికి వస్తాయని గొగోయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# అరుణ్ జైట్లీ స్టేడియంలో బయటపడ్డ భద్రతా వైఫల్యం

**కోహ్లీ కోసం మైదానంలోకి దూసుకొచ్చిన ఫ్యాన్స్?**
**నిర్లక్ష్యం ప్రదర్శించడంపై విమర్శలు**

టీమ్ఇండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ రంజీ మ్యాచ్ ఆడటం వల్ల ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానానికి అభిమానులు పోటెత్తారు. బ్యాటింగ్‌లో విరాట్ తడబాటుకు గురైనప్పటికీ, అతడిని చూసేందుకూ ఫ్యాన్స్ మైదానానికి భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో ఢిల్లీ క్రికెట్ సంఘం భారీగా భద్రత చర్యలు చేపట్టినట్లు వార్తలు వచ్చాయి. వాస్తవ పరిస్థితిలోకి వచ్చేసరికి మాత్రం భద్రతా వైఫల్యం స్పష్టంగా కనిపించింది. సెక్యూరిటీని దాటుకొని మ్యాచ్? మధ్యలో ముగ్గురు అభిమానులు విరాట్?వైపు మైదానంలోకి దూసుకొచ్చారు. శనివారం విరాట్ కోహ్లీ ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో ముగ్గురు అభిమానులు మైదానంలోకి దూసుకొచ్చారు. కోహ్లీ పాదాలను తాకేందుకు యత్నించారు. తొలి రోజు ఆటలోనూ ఓ అభిమాని ఇలానే చేశాడు. దీంతో సోషల్ మీడియాలో ఆ వీడియోలు వైరల్ అయ్యాయి. వెంటనే గ్రౌండ్ సిబ్బంది, పోలీసులు వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. అయితే, స్టార్ ప్లేయర్ భద్రత విషయంలో ఇలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రెండు సార్లు స్టార్ ప్లేయర్ విషయంలో భద్రతా వైఫల్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు? రైల్వేస్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ తరఫున బరిలోకి దిగిన విరాట్ తొలి ఇన్నింగ్స్?లో (6) సింగిల్ డిజిట్‌కే ఔటయ్యాడు. సంగ్వాన్ బౌలింగ్‌లో లైన్ అండ్ లెంగ్త్ బంతిని ఆడటంలో విఫలమైన కోహ్లీ వికెట్ సమర్పించుకున్నాడు. దీంతో దేశవాళీ క్రికెట్ బరిలోకి దిగి విఫలమైన స్టార్ బ్యాటర్ల తాజా జాబితాలో కోహ్లీ కూడా చేరిపోయాడు. ఇంతకుముందు రౌండ్ మ్యాచ్?లో రిషభ్ పంత్, రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ కూడా రాణించలేకపోయారు.




# వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక వికెట్లు

**ఆస్ట్రేలియా స్టార్ స్పిన్నర్ నాథన్ లయన్ చరిత్ర**



ఆస్ట్రేలియా స్టార్ స్పిన్నర్ నాథన్ లయన్ చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలోనే అత్యధిక వికెట్ల తీసిన బౌలర్‌గా నిలిచాడు. శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో 7 వికెట్లు తీయడం ద్వారా ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలోనే ప్యాట్ కమిన్స్, రవిచంద్రన్ అశ్విన్‌లను అధిగమించాడు. ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్.. డబ్ల్యూటీసీ చరిత్రలోనే 200 వికెట్ల మైలురాయి అందుకున్న తొలి బౌలర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. తాజాగా లయన్ 49 మ్యాచ్‌ల్లో 203 వికెట్లు తీసి అతన్ని అధిగమించాడు. ప్యాట్ కమిన్స్ 47 మ్యాచ్‌ల్లో 200 వికెట్లతో తర్వాతి స్థానంలో ఉండగా.. అశ్విన్ 195 వికెట్లతో మూడో స్థానంలో నిలిచాడు. మిచెల్ స్టార్క్(168), జస్‌ప్రీత్ బుమ్రా(156) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అంతేకాకుండా శ్రీలంక గడ్డపై అత్యధిక వికెట్లు తీసిన విదేశీ బౌలర్‌గా కూడా నాథన్ లయన్ నిలిచాడు. ఈ క్రమంలో అతను అశ్విన్‌ను అధిగమించాడు. శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో ప్రభత్ జయసూర్యను ఔట్ చేసి ఈ ఫీట్ సాధించాడు. శ్రీలంక గడ్డపై నాథన్ లయన్ ఇప్పటి వరకు 39 వికెట్లు తీయగా.. అశ్విన్(38), సయీద్ అజ్మల్(38), షేన్ వార్న్(37), యాసిర్ షా(33) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 242 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 654/6 భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. ఉస్మాన్ ఖవాజా(232) డబుల్ సెంచరీతో రాణించగా.. స్టీవ్ స్మిత్(141), జోష్ ఇంగ్లిస్(102) సెంచరీలతో చెలరేగారు. అనంతరం శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో165 పరుగులకే కుప్పకూలింది. మాథ్యూ(5/63) ఐదు వికెట్లు తీయగా.. నాథన్ లయన్(3/57) మూడు వికెట్లు పడగొట్టాడు. దాంతో ఫాలో ఆన్ ఆడిన శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో 247 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

# సబ్‌స్టిట్యూషన్‌పై చెలరేగుతున్న దుమారం

**తప్పుబడుతున్న బట్లర్, మాజీ క్రికెటర్లు**

టీమిండియా యువ పేసర్ హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేయడం తీవ్ర వివాదాస్పదమైంది. అతను బరిలోకి దిగడాన్ని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్‌తో సహా మాజీ క్రికెటర్లు తప్పుబడుతున్నారు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా పుణె వేదికగా శుక్రవారం జరిగిన నాలుగో టీ20లో సమష్టిగా రాణించిన టీమిండియా 15 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించిన విషయం తెలిసిందే. ఈ గెలుపుతో 3-1తో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకుంది. అయితే ఈ మ్యాచ్‌లో హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా టీ20ల్లోకి అరంగేట్రం చేసి మ్యాచ్ విన్నింగ్ పెర్ఫామెన్స్ కనబర్చాడు. మూడు కీలక వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. శివమ్ దూబే కంకషన్ గాయానికి గురవ్వడంతో అతని స్థానంలో బరిలోకి దిగాడు. భారత బ్యాటింగ్ సందర్భంగా ఆఖరి ఓవర్‌లో జేమీ ఓవర్టన్ వేసిన బౌన్సర్ శివమ్ దూబే హెల్మెట్‌కు బలంగా తాకింది. రూల్స్ ప్రకారం ఫిజియోలు వచ్చి అతన్ని పరీక్షించారు. బాగానే ఉందని చెప్పిన శివమ్ దూబే బ్యాటింగ్ కూడా కొనసాగించాడు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ అతను ఫీల్డింగ్ చేయలేదు. రెండు ఓవర్ల తర్వాత అతని స్థానంలో హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా బరిలోకి దిగాడు. 3 వికెట్లు తీయడంతో పాటు జోస్ బట్లర్ క్యాచ్ అందుకున్నాడు. అయితే ఇది రూల్స్‌కు విరుద్ధమని, అన్యాయమని జోస్ బట్లర్ అసహనం వ్యక్తం చేశాడు. హర్షిత్ రాణా శివమ్ దూబేకు సరిపోలే ఆటగాడు ఏ మాత్రం కాదని మండిపడ్డాడు. ఈ నిర్ణయం తమ విజయాన్ని ప్రభావితం చేసిందన్నాడు. ఈ క్రమంలోనే కంకషన్ సబ్‌స్టిట్యూషన్ రూల్ తీవ్ర చర్చనీయాంశమైంది. అసలు ఈ రూల్ ఏంటో తెలుసుకుందాం. క్రికెట్‌లో ప్రమాదాలు తగ్గించడానికి, ఆస్ట్రేలియా క్రికెటర్ ఫిలిప్ హ్యూస్ మరణం వంటి ఉదంతాలు పునరావృతం కావద్దనే ఉద్దేశంతో ఐసీసీ ఈ కంకషన్ రూల్ తీసుకొచ్చింది. బ్యాటర్ హెల్మెట్, తల, మెడ భాగంలో బంతి తాకినప్పుడు తప్పనిసరిగా ఫిజియోలు వచ్చి పరిశీలించాలనే నియమం పెట్టింది. అంతేకాకుండా కంకషన్ గాయానికి గురైన ప్లేయర్ ఆడలేని పరిస్థితి ఉంటే సబ్‌స్టిట్యూట్‌గా మరొకరిని తుది జట్టులోకి తీసుకునే వెసులుబాటు కల్పించింది. ఐసీసీ నియమం 1.2.7.3 ప్రకారం కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా సరిపోలే ఆటగాడిని బరిలోకి దించవచ్చు. అయితే ఈ అభ్యర్థనను మ్యాచ్ రిఫరీ ఆమోదించాలి. ఈ నిర్ణయం కారణంగా కంకషన్ రిప్లేస్‌మెంట్ చేసే జట్టుకు ఎక్కువ ప్రయోజనం చేకూరకూడదు. అంటే బ్యాటర్ స్థానంలో బ్యాటర్, బౌలర్ స్థానంలో బౌలరే, ఆల్‌రౌండర్ స్థానంలో ఆల్‌రౌండనే ఆడించాలి. అయితే ఐసీసీ రూల్ 1.2.7.7 ప్రకారం కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌పై మ్యాచ్ రిఫరీదే తుది నిర్ణయం. ఈ నిర్ణయాన్ని అప్పీల్ చేసే అవకాశం ప్రత్యర్థి జట్టుకు ఉండదు. ఈ క్రమంలోనే మ్యాచ్ రిఫరీ జవగళ్ శ్రీనాథ్.. శివమ్ దూబే స్థానంలో హర్షిత్ రాణా ఆల్‌రౌండర్‌గా పరిగణించి కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌కు అనుమతించాడు. అయితే ఈ ఇద్దరూ సరిపోలే ఆటగాళ్లు కాదని ఈ ప్రపంచానికి మొత్తం




తెలుసని, ఇది అన్యాయమని మాజీ క్రికెటర్లు తప్పుబడుతున్నారు. టీమిండియా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌ను వాడుకోవడం ఇదే తొలిసారి కాదు. 2020లో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20లో జడేజా స్థానంలో చాహల్‌ను కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌గా బరిలోకి దించింది. ఆ మ్యాచ్‌లో చాహల్ 3 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

# పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై అనవసరమైన ఆరోపణలు

**కొందరు తమ లిమిట్స్‌ను దాటుతున్నారు**
**పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మోసిన్ నక్వీ**



టీమ్ఇండియాపై వీలు చిక్కినప్పుడల్లా సెటైర్లు వేస్తుంటారు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మోసిన్ నక్వీ. సందర్భం ఏదైనా సరే ఆయన దాన్ని భారత్‌తో ముడిపెట్టి మాట్లాడుతుంటారు. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం స్టేడియాలు ఎప్పటికి రెడీ అవుతాయన్న ప్రశ్నకు సమాధానం ఇచ్చిన ఆయన, ఆ సమయంలోనూ భారత్‌పై తనకున్న ఆక్రోశాన్ని బయపెట్టారు. "బయట నుంచి కామెంట్లు చేసే కొందరు తమ లిమిట్స్?ను దాటుతున్నారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు. స్టేడియాలు ఇంకా పూర్తి కాలేదని, పాక్ నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ తరలిపోతుందంటూ బోర్డర్‌కు అవతలి నుంచి కూడా చాలా వ్యాఖ్యలు వినిపించాయి. అయితే, పీసీబీ అధ్యక్షుడిగా నేను మీకు హామీ ఇస్తున్నాను. ఛాంపియన్స్ ట్రోఫీనే కాకుండా ట్రై సిరీస్‌ను కూడా మేము గ్రాండ్?గానే నిర్వహిస్తాం. మేం చేసే ఈ ఏర్పాట్ల గురించి ఎన్ని కామెంట్లు వచ్చినా సరే అస్సలు వెనకడుగు వేయం. రాత్రింబవళ్లు పీసీబీ అధికారులు దీని కోసం ఎంతగానో కష్టపడుతున్నారు. అన్ని జట్లకూ ఘనంగా స్వాగతం పలికేందుకు మేము సంసిద్ధమవుతున్నాం. వారి సేఫ్టీకి మేము బాధ్యత వహిస్తాం. టోర్నీ నిర్వహణకు మా నుంచి ఎటువంటి ఆటంకాలు లేకుండానే చూస్తున్నాం" అని నక్వీ వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 16న లాహోర్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభ వేడుకలు నిర్వహించనున్నట్లు నక్వీ తెలిపారు. గత సంప్రదాయాలకు భిన్నంగా ఈసారి కెప్టెన్లతో ఫొటోషూట్‌లు, ప్రెస్ కాన్ఫరెన్స్‌లు ఉండవని, కొన్ని జట్ల ట్రావెలింగ్ షెడ్యూల్ కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఓపెనింగ్ సెరిమనీకి సభ్య దేశాల క్రీడా మంత్రులతో పాటు కొందరు అధికారులకు ఆహ్వానం పంపిస్తామని అన్నారు. ఆతిథ్యదేశంగా అది తమ బాధ్యత అని పేర్కొన్నారు. భారత్ ప్రతినిధులను ఈ వేడుకకు పిలవనున్నట్లు తెలిపారు.

# హార్దిక్ పాండ్య టీ20ల్లో 1500 పరుగుల పరుగులు

భారత స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య తాజాగా అరుదైన ఘనత సాధించాడు. టీ20ల్లో 1500 పరుగుల పరుగులు, 50 వికెట్లతోపాటు కనీసం ఐదు ఫిఫ్టీలు చేసిన తొలి భారత ప్లేయర్ గా నిలిచాడు. శుక్రవారం ఇంగ్లాండ్ తో జరిగిన నాలుగో టీ20లో పాండ్యా ఈ ఘనత సాధించాడు. 79/5తో జట్టు క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు బ్యాటింగ్ కు దిగిన పాండ్యా.. 27 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేశాడు. ఓవరాల్ గా 30 బంతుల్లో 53 బాదిన సంగతి తెలిసిందే. ఇందులో నాలుగు ఫోర్లు, కళ్లు చెదిరే నాలుగు సిక్సర్లు కూడా ఉన్నాయి. మరో ఆల్ రౌండర్ శివమ్ దూబేతో కలిసి భారత్ భారీ స్కోరు సాధించేందుకు బాటలు వేశాడు. ఈ క్రమంలో టీ20ల్లో అరుదైన ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాడు. ఇప్పటికే ఈ జాబితాలో ముగ్గురు అంతర్జాతీయ ప్లేయర్లు చోటు సాధించారు. తొలుత బంగ్లాదేశ్ కు చెందిన స్టార్ ఆల్ రౌండర్ షకీబల్ హసన్ చోటు దక్కించుకున్నాడు. ఆ తర్వాత ఆఫ్ఘనిస్తాన్ కు చెందిన మహ్మద్ నబీ, జింబాబ్వేకు చెందిన సికిందర్ రాజా ఈ జాబితాలో స్థానం సంపాదించారు. తాజాగా హార్దిక్ పాండ్యా ఈ మ్యాచ్ లో ఫిఫ్టీ చేయడం ద్వారా ఈ ఘనత సాధించాడు. వైట్ బాల్ క్రికెట్ లో తిరుగులేని ఆల్ రౌండర్ గా ఎదిగిన పాండ్యా.. అటు బ్యాట్, ఇటు బంతితోనూ సత్తా చాటి టీమిండియాకు ఎన్నో విజయాలు అందించాడు. ఇక మూడో టీ20లో చివరివరకు నిలిచినా జట్టును గెలిపించలేకపోయాడని విమర్శల పాలయ్యాడు. స్లోగా ఆడటంతో ఆ మ్యాచ్ లో భారత్ ఓడిపోయిందన్న విమర్శలకు తన బ్యాట్ తో తగిన రీతిలో జవాబిచ్చిన పాండ్యా.. కేవలం 27 బంతుల్లోనే ఫిఫ్టీ సాధించాడు. టీ20ల్లో భారత్ తన జోరును ప్రదర్శిస్తోంది. ఈ ఏడాది సొంతగడ్డపై తొలి టీ20 సిరీస్ ను భారత్ సాధించింది. సొంతగడ్డపై భారత్ కిది వరుసగా 17వ టీ20 సిరీస్ కావడం విశేషం. శుక్రవారం పుణేలో జరిగిన నాలుగో టీ20లో ఇంగ్లాండ్ పై 15 పరుగులతో విజయం సాధించింది. బౌలర్లందరూ సమష్టిగా రాణించడంతో మళ్లీ గెలుపుబాటలోకి భారత్ ఎక్కింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ దిగిన భారత్ ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 181 పరుగులు చేసింది. ఛేజింగ్ లో ఇంగ్లాండ్ 19.4 ఓవర్లలో 166 పరుగులకే ఆలౌటైంది. ఈ మ్యాచ్ లో భారత్ కు అన్ని కలిసి వచ్చాయి. ముఖ్యంగా చేసిన రెండు మార్పులు చాలా కలిసి వచ్చాయి. బ్యాటింగ్ లో పాండ్యాతోపాటు రింకూ సింగ్, శివమ్ దూబే సత్తా చాటారు. అలాగే కంకషన్ కు గురై దూబే మైదానం వీడగా, అతని స్థానంలో వచ్చిన హర్షిత్ రాణా మూడు వికెట్లతో సత్తా చాటాడు. తాజా విజయంతో సిరీస్ ను 3-1తో భారత్ కైవసం చేసుకుంది. సిరీస్ లో ఆఖరుదైన ఐదో టీ20 ముంబైలో ఫిబ్రవరి 2 (ఆదివారం) జరుగుతుంది. ఆ తర్వాత ఈనెల 6 నుంచి ఇరుజట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభమవుతుంది.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# మనం చేసే ర్యాగింగ్ ఇతరుల ప్రాణాలు హరిస్తుంది : సమంత

సమంత ఏమన్నారంటే "రోజులు మారాయి.. అన్నీ అప్‌డేట్ అవుతున్నాయి. మనం 2025లో ఉన్నాం. అయినా మనుషుల్లో మార్పు కనిపించడం లేదు. ద్వేషం, విషంతో నిండిన కొంతమంది వ్యక్తుల కారణంగా ఓ బాలుడు తన జీవితాన్ని కోల్పోయాడు. హేళనగా చూడటం, ర్యాగింగ్ వంటివి ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన తెలియజేస్తోంది. మన దగ్గర కఠినమైన ర్యాగింగ్ చట్టాలు ఉన్నాయి. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చెబితే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందోనని చాలామంది విద్యార్థులు సైలెంట్‌గా ఉంటున్నారు. ఇబ్బందుల్ని బయటకు చెప్పడం లేదు. తమలో తామే బాధ పడుతున్నారు. మనం ఎక్కడ విఫలం అవుతున్నాం. ఈ ఘటనపై సంతాపం తెలియజేయడమే కాదు.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయాలి. అధికారులు ఈ ఘటన గురించి క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుకుంటున్నా. నిజానిజాలు బయటకు వస్తాయని ఆశిస్తున్నాను. ఆ విద్యార్థికి న్యాయం జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే, ఎదుటి వారి నుంచి బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే వాటి గురించి బయటకు మాట్లాడాలి. అలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి" అని సమంత తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కథానాయిక కీర్తి సురేశ్ కూడా దీనిని ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. ఆ బాలుడికి న్యాయం జరగాలని కోరారు. దీనికి కారణమైన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనవరి 15న జరిగిన ఈ ఘటన కేరళలో తీవ్ర చర్చకు దారితీసింది. తోటి విద్యార్థుల వేధింపులు, అవమానకర చర్యలు తట్టుకోలేక ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. తమ కుమారుడు ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితుల ను తెలియజేస్తూ విద్యార్థి తల్లి ఇటీవల సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది.



# రష్మిక డెడికేషన్‌కు హాట్సాప్ : విక్కీకౌశల్



మరాఠీ యోధుడు ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రాజెక్ట్ ఛావా. బాలీవుడ్ స్టార్ యాక్టర్ విక్కీకౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. రష్మిక ఇందులో మహారాణి యేసుబాయి పాత్రలో నటిస్తోంది. ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా విక్కీకౌశల్ అండ్ రష్మిక టీం రీసెంట్‌గా హైదరాబాద్‌కు వచ్చేసిందని తెలిసిందే. అయితే కాలుకి గాయంతో కొన్ని రోజులుగా బెడ్ రెస్ట్‌లో ఉందని తెలిసిందే. నడవలేని స్థితిలో విశ్రాంతి తీసుకోవాల్సిన రష్మిక మందన్నా.. అదేమీ పట్టించుకోకుండా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. విక్కీ కౌశల్ సాయంతో వీల్ ఛైర్‌లో ఈవెంట్‌కు వచ్చిన రష్మికమందన్నాకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రష్మిక మందన్నా సంప్రదాయ పద్దతిలో విక్కీ కౌశల్‌కు హారతి పట్టి నుదుట బొట్టు పెట్టింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. కదలలేని స్థితిలో ఉన్నప్పటికీ వీల్‌ఛైర్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొంటుండటంతో రష్మికమందన్నా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌కు, డెడికేషన్‌కు అందరూ ఫిదా అవుతున్నారు. ఈ చిత్రాన్ని మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ నిర్మిస్తున్నాడు. రష్మిక మందన్నా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉంది. శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో ధనుష్ నటిస్తోన్న కుబేరలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. ది గర్ల్ ఫ్రెండ్ మూవీ కూడా చేస్తుంది.



# మూడో పెళ్లికి అమీర్‌ఖాన్ సిద్ధం



బాలీవుడ్ స్టార్ నటుడు ఆమీర్ ఖాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడింగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు. ఆయన్ని ముద్దుగా మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అని కూడా పిలుస్తుంటారు. లగాన్, గజినీ, పీకే, దంగల్‌తోపాటు ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్స్ అందించి సక్సెస్ రేంజ్‌లో ఉన్న ఈ స్టార్ పర్సనల్ లైఫ్‌లో మాత్రం అంత హ్యాపీగా లేదనే చెప్పాలి. ఇప్పటికే ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమీర్ వయసు 59 ఏళ్లు. ఈ క్రమంలోనే ఆమీర్ ముచ్చటగా మూడో పెళ్లిక సిద్ధమైనట్లు తెలిసింది. బెంగళూరుకు చెందిన ఓ మహిళతో ఆమీర్ ఖాన్ గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఆమెను ఇటీవలే తన కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేసినట్లు టాక్. వీరి పెళ్లికి కుటుంబ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అన్నీ కుదిరితే అతి త్వరలోనే ఆమీర్ మూడోసారి పెళ్లి పీటలు ఎక్కనున్నట్లు నటుడి దగ్గరి వ్యక్తి ఒకరు చెప్పినట్లు జాతీయ మీడియాలో కూడా వరుస కథనాలు వస్తున్నాయి. 'ఆమీర్ బెంగళూరుకు చెందిన ఓ మహిళతో డేటింగ్‌లో ఉన్నారు. వారి గోప్యతను గౌరవించి వ్యక్తిగత వివరాలు వెల్లడించలేను. ఆమెను ఆమీర్ తన కుటుంబ సభ్యులందరికీ పరిచయం చేశాడు. ఆ మీటింగ్ చాలా బాగా జరిగింది' అంటూ సరదు వ్యక్తి చెప్పినట్లు మీడియా పేర్కొంది.

# సాయిపల్లవికి విశ్రాంతి అవసరం

సాయిపల్లవికి విశ్రాంతి కావాలని వైద్యులు సూచించారు. ఆమె అనారోగ్యానికి గురయ్యారని దర్శకుడు చందు మొండేటి ముంబయిలో జరిగిన 'తండేల్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో చెప్పారు. అందుకే ఆమె ఈవెంట్‌కి హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ "సాయిపల్లవి కొన్ని రోజుల నుంచి జ్వరం, జలుబు తో బాధ పడుతున్నారు. అయినా సినిమాకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో ఆమె మరింత నీరసించారు. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజులు బెడ్ రెస్ట్ లి అవసరమని సూచించారు. అందుకే ఆమె ముంబయి వేదికగా జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు" అని అన్నారు. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందు మొండేటి దర్శకత్వం వహించిన చిత్రం 'తండేల్'. వాస్తవ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ఈ ప్రేమకథలో రాజుగా నాగచైతన్య, బుజ్జిగా సాయిపల్లవి కనిపించనున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా.

# సైఫ్ అలీఖాన్ కొడుకు సినిమా ఫస్ట్‌లుక్ రిలీజ్

బాలీవుడ్ అగ్ర నటుడు సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే ఇబ్రహీం ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు అగ్ర దర్శకుడు, నిర్మాత కరణ్ జోహార్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. అయితే ఇబ్రహీం అలీఖాన్ ఓటీటీ డెబ్యూ ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్, ఓటీటీ స్ట్రీమింగ్ వేదికను రివీల్ చేశారు మేకర్స్. ఇబ్రహీం అలీఖాన్ కథానాయకుడిగా ఎంట్రీ ఇవ్వబోతున్న చిత్రం నదానియన్. ఈ సినిమాలో శ్రీదేవి చిన్నకూతురు ఖుషి కపూర్ కథానాయికగా నటిస్తుంది. షాన గౌతమ్ దర్శకత్వం వహిస్తుండగా.. ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, సోనేం మిశ్రా కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ వేదికగా త్వరలోనే ప్రీమియర్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ ఫస్ట్ లుక్ గమనిస్తే.. ఈ చిత్రం యూత్‌ఫుల్ కథతో రాబోతున్నట్లు తెలుస్తుంది.

